



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 119 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 21 జనవరి 2026 పేజీలు : 12 వెల : 2/-




## స్కూల్లో క్షుద్ర పూజల కలకలం

అన్నమయ్య, విశ్వం వాయిస్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం కాగతి ప్రాథమికోన్నత పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గుర్తుతెలియని వ్యక్తులు ఉదయం పాఠశాల మిగతా .. 2లో..



## మహిళా కానిస్టేబుల్ జయ శాంతికి సత్కారం

విశ్వం వాయిస్ న్యూస్ : రంగంపేట పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ అయిన ఆముదాల జయ శాంతి ఇటీవల తన బిడ్డతో ఇంటికి వెళుతూ మిగతా .. 2లో..



## గణతంత్ర వేడుకలకు అమరావతి ముస్తాబు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రజా రాజధాని అమరావతిలో ఈ నెల 26న తొలిసారిగా నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర మిగతా .. 2లో..

### ఇకపై ఉదయం ధాన్యం కొంటే..

## సాయంత్రానికి నగదు జమ

### పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు మిగతా .. 2లో..

### క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్‌ను

# నెలకొల్పండి

- ఐబీఎంను కోరిన చంద్రబాబు
- యూఏఈ ఆర్థిక మంత్రితో చంద్రబాబు భేటీ
- దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించింది
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు




దావోస్, విశ్వం వాయిస్ న్యూస్ : దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొంటున్నారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఏబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు.

**యూఏఈ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ**

స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు.. యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య మిగతా .. 2లో..



### భారత్‌తో

## వాణిజ్య ఒప్పందం..

### మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ : ఈయూ చీఫ్

విశ్వం వాయిస్ న్యూస్ : భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఆ డీల్ దాదాపు ఖరారయ్యే దశలో ఉంది. దీనిని ఉద్దేశించి యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉంది. మనం చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తారు. దీనివల్ల కోట్లాదిమంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి-దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుంది. ఇది ప్రపంచ జీడీపీలో 25శాతానికి సమానం" అని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మిగతా .. 2లో..

### వైకాపా హయాంలో

## మెప్మా నిధుల మేత

### నేతలు, అధికారులు కుమ్మక్కై రూ.1.22 కోట్లు స్వాహా

### రుజువులు చూపించిన వైకాపా ఎంపీ బోస్



వివరాలను మీడియాకు చూపిస్తున్న ఎంపీ బోస్

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పురపాలక సంఘానికి చెందిన మెప్మా నిధులు రూ.1.22 కోట్లను వైకాపా పాలనలో నాటి అధికార పార్టీ నేతలు, అప్పటి పురపాలక కమిషనర్, గుత్తేదార్లు దోచేశారని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ మిగతా .. 2లో..

## నితిన్ నబీన్ నా బాస్..

### ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



విశ్వం వాయిస్ న్యూస్ : భాజపా జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో మిగతా .. 2లో..

### ఏపీలో ఆర్ఎంజడ్ సంస్థ

## రూ.లక్ష కోట్ల పెట్టుబడులు




దావోస్, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ఆర్ఎంజడ్ సంస్థ ఏపీలో మరో భారీ పెట్టుబడి పెట్టనుంది. మంగళవారం దావోస్‌లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేశ్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు మిగతా .. 2లో..



### భార్యాభర్తల గొడవలు..

## కోర్టుల్ని యుద్ధభూములుగా చేసుకోవద్దు : సుప్రీంకోర్టు

విశ్వం వాయిస్ న్యూస్ : వైవాహిక జీవితంలో గొడవలు పడే దంపతులు కోర్టులను యుద్ధ భూములుగా చేసుకుని సాగించే వ్యక్తిగత కక్ష సాధింపులను అనుమతించలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు ఈ కేసులను మరింత జటిలం మిగతా .. 2లో..

### సిట్ విచారణను పక్కదారి పట్టించేందుకు

## హరీష్ యత్నం

### చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు సిట్ పిలుస్తుందని తెలియగానే బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ప్రభుత్వంపై బురద చల్లారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. సిట్ విచారణను పక్క దారి పట్టించే విధంగా ఆయన మాట్లాడారన్నారు. సిట్ విచారణలోని వాస్తవాలను ప్రజలకు తెలియకుండా ట్రిక్స్ ప్లే చేస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏం జరిగిందో తెలంగాణ సమాజానికి తెలియజెప్పేందుకే మిగతా .. 2లో..

## దావోస్‌లో ట్రంప్ విందు..



### ఏడుగురు భారతీయ సీఈవోలకు ఆహ్వానం

విశ్వం వాయిస్ న్యూస్ : వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది దేశాధినేతలు, వ్యాపార వేత్తలు, రాజకీయ ప్రముఖులు స్విట్జర్లాండ్‌లోని దావోస్ చేరుకుంటున్నారు. ఇందులో మిగతా .. 2లో..



### అబూసలేంకు పెరోల్ ఇస్తే

## పారిపోతాడు

### మహారాష్ట్ర ప్రభుత్వం

విశ్వం వాయిస్ న్యూస్ : ముంబయి పేలుళ్ల ఘటన (1993)లో కీలక పాత్రధారి అబూసలేంపై మహారాష్ట్ర ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. తన సోదరుడి మరణం నేపథ్యంలో 14 రోజుల పెరోల్ కోరుతూ బాంబే మిగతా .. 2లో..

### తెలంగాణకు మరో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు

## కేంద్రం ఆమోదం



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రకృతి, పర్యావరణ ప్రేమికులకు శుభవార్త. తెలంగాణకు మరో 6 కొత్త అర్బన్ ఫారెస్ట్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ 'నగర్ వన్ యోజన' కింద నిధులు మంజూరయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా మావలా, యాపల్‌గూడ-2, మిగతా .. 2లో..

### వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలు తగిలి

## ఏనుగు మృతి



పెద్దపంజాణి, గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ : వేటగాళ్లు అమర్చిన విద్యుత్తు తీగలు తగిలి ఏనుగు మృతి చెందింది. ఈ ఘటన చిత్తూరు జిల్లా మిగతా .. 2లో..

### ఈ నెల 24 లేదా 27న

## మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా కలెక్టర్లతో ఎస్ఈసీ రాణికుముదిని మిగతా .. 2లో..

### సాక్షుల్ని ప్రభావితం చేయొద్దని

## హరీశ్‌రావును ఆదేశించాం : సజ్జనార్



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి హరీశ్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. విచారణకు హాజరు కావాలని ఆయనకు మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్‌ను నెలకొల్పండి

బలో పేతంపై ఇరువురు నేతలు చర్చిం చారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుది రింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొ న్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబ డుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు.

**దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించింది: సీఎం చంద్రబాబు**

వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రా మికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏవో, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ సహా పలు విదేశీ కంపెనీల ప్రతి నిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో పెట్టు బడులు, విశాఖ సీఐఐ భాగస్వామ్య సద స్సులో సాధించిన పెట్టుబడులను సీఎం వివరించారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టామని చంద్ర బాబు పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల దగ్గరకు స్వయంగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. వారిని ఆత్మీయంగా పలకరించారు.

### భారత్‌తో

# వాణిజ్య ఒప్పందం..

ఉర్సులా వెల్లడించారు. వచ్చే వారం ఆమె భారత్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి. తాము పెద్దన్నగా భావించే అమెరికాతో గ్రీన్‌లాండ్ విషయంలో ఐరోపా దేశాలకు విభేదాలు తలెత్తాయి. నాటో మిత్ర దేశాలని కూడా చూడకుండా ట్రంప్ సుంకాలు విధించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని 7 దేశాలు ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, బ్రిటన్‌పై ట్రంప్ 10 శాతం అదనపు సుంకాలను ప్రకటించారు. ఇవి ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. అప్పటికీ దిగిరాకపోతే జూన్ నుంచి ఆ సుంకాలను 25శాతానికి పెంచుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఉర్సులా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# స్కూల్లో క్షుద్ర పూజల కలకలం

ఆవరణలోకి ప్రవేశించి ముగ్గు వేసి, నిమ్మకాయలు కోసి, అక్షింతలు చల్లి తాంత్రిక పూజలు చేసినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ ఘటనతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తూ చౌడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# మహిళా కానిస్టేబుల్ జయ శాంతికి సత్కారం

సామర్లకోట ఫ్లైఓవర్ మీద ట్రాఫిక్ నిలిచిపోవడంతో వెంటనే తన బిడ్డతో ఐదు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్ క్లియర్ చేసి అందరు ప్రశంసలు అందుకోవడంతో ఈరోజు రంగంపేట ఎస్సై మరియు రంగంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆముదాల జయ శాంతిని సత్కరించి అభినందనలు తెలిపి భవిష్యత్తులో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని రంగంపేట ఎస్సై కొనియాడారు.

# గణతంత్ర వేడుకలకు అమరావతి ముస్తాబు

ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఏటా విజయవాడలో నిర్వహిస్తోంది. ఇకపై వీటిని అమరావతిలో నిర్వహించాలని నిర్ణయించింది. రాయపూడి సమీపంలో ఎమ్మెల్యే భవన సముదాయాల నుంచి హైకోర్టు భవన సముదాయాలకు వెళ్లే మార్గంలో సుమారు 22 ఎకరాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రస్తుతం గ్యాలరీలు, వేదిక నిర్మాణం, శకటాల రూపకల్పన పనులు జోరుగా సాగుతున్నాయి. పరేడ్ నిర్వహణకు సన్నద్ధతలో భాగంగా సోమవారం పోలీసులు నమూనా కవాతు చేశారు.

### ఇకపై ఉదయం ధాన్యం కొంటే..

# సాయంత్రానికి నగదు జమ

పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం ఆయన విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

### వైకాపా హయాంలో

# మెప్మా నిధుల మేత

సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మరీ.. అప్పటి నిధుల స్వాహాపై ఆధారాలను చూపించారు. పేదరిక నిర్మూలనకు ఉపయోగించాల్సిన మెప్మా నిధులను నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లించారని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి, బాధ్యులను శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 'వైకాపా ప్రభుత్వం అప్పట్లో కొందరు పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చింది. అందులో భాగంగా రామచంద్రపురం పట్టణానికి చెందిన లబ్ధిదారులకు వెల్ల, వెల్లసావరం, ఉండూరు, హసనబాద గ్రామాల్లో స్థలాలు కేటాయించింది. ఈ నాలుగు చోట్లా మున్సిపాలిటీ మెప్మా నిధులను అప్పటి మున్సిపల్ కమిషనర్ ఇళ్ల నిర్మాణానికి మళ్లించారు. చివరకు ఇళ్లు కూడా కట్టించకుండా నిర్మాణ సామగ్రిని నెల్లూరుకు చెందిన కాంట్రాక్టర్లతో కలిసి స్వాహా చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఈ విషయాలన్నీ వెలుగులోకి వచ్చాయి' అని ఎంపీ బోస్ వివరించారు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని, సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఈ అవినీతి కారణంగా బదిలీపై వెళ్లిన ఓ ఉద్యోగి తన సొంత డబ్బులు రూ.40 లక్షలు చెల్లించాల్సి వచ్చిందన్నారు.

### సిట్ విచారణను పక్కదారి పట్టించేందుకు

# హరీష్ యత్నం

సిట్ దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. "సృజన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కాంట్రాక్టులు కట్టబెట్టారని హరీశ్ రావు, కేటీఆర్ ఆరోపిస్తున్నారు. సృజన్‌రెడ్డి బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి అల్లుడు. తన అల్లుడిని ఎందుకు బద్నాం చేస్తున్నారని ఆయన గతంలోనే ప్రశ్నించారు. బీఆరచవతీతీచస్ హయాంలోనూ సృజన్ రెడ్డి తదితరులకు కాంట్రాక్టులు దక్కాయి. రేవంత్ రెడ్డికి మీలాగా దోచుకోవాలనే ఆలోచన లేదు. గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డికి, కేటీఆర్, హరీశ్?రావుకు మంచి సంబంధాలున్నాయి. లోక్‌సభ సభ్యుడిగా సింగరేణిలో నిజానిజాలు తేలాలని కేంద్రానికి లేఖ రాస్తాను. హిల్ట్ పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం కేవలం చర్చ మాత్రమే చేసింది. అందులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదు. రూ.5 లక్షల కోట్లు అంటూ కేటీఆర్, హరీశ్?రావు హడావుడి చేస్తున్నారు. సొంత ఇంటి అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారని మాజీ ఎమ్మెల్సీ కవిత స్వయంగా చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అధికార దుర్వినియోగం బయటపడుతుంటే ఆ పార్టీ నేతలు తట్టుకోలేకపోతున్నారు" అని చామల వ్యాఖ్యానించారు.

# నితిన్ నబీన్ నా బాస్..

సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి' అని మోదీ అన్నారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు.

# రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

50 ఎకరాల్లో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో జిసిసి పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్?ఎంజడ్? సంస్థ అంగీకరించింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్? ఏర్పాటుకు కూడా ఆ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతు ఇస్తుందన్నారు. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరోవైపు రాయలసీమలో టేకులోడు వద్ద ఆర్ఎంజడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాల్లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది.

# దావోస్‌లో ట్రంప్ విందు..

పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరేళ్ల తర్వాత వస్తున్నారు. ఈ సందర్భంగా ట్రంప్ ఏర్పాటు చేసే విందుకు ఏడుగురు భారతీయ సీఈవోలకు ఆహ్వానం అందినట్లు సమాచారం. టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ మిత్తల్, విప్రో సీఈవో శ్రీని పల్లియా, ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ ఎస్.పరేఖ్, బజాజ్ ఫిన్‌సర్వ్ సీఎండీ సంజీవ్ బజాజ్, మహీంద్రా గ్రూపు సీఈవో అనీశ్ షా, జూబిలెంట్ భర్తియా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు హరి ఎస్.భర్తియాలు హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాల నుంచి 3వేలకు పైగా ప్రతినిధులు రానున్నారు. అనేక దేశాలపై సుంకాలు విధిస్తుండటం, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా పలు చోట్ల ఘర్షణపూరిత వాతావరణం నెలకొన్న తరుణంలో ట్రంప్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అబూసలేంకు పెరోల్ ఇస్తే పారిపోతాడు

హైకోర్టులో అబూ సలేం పిటిషన్ వేశాడు. దానిని వ్యతిరేకిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ గ్యాంగ్‌స్టర్‌కు పెరోల్ ఇస్తే పారిపోతాడని తెలిపింది. 1993లో పోర్చుగల్‌కు పారిపోయిన అంశాన్ని గుర్తు చేసింది. అవసరం అయితే రెండు రోజుల పెరోల్ ఇవ్వొచ్చని సూచించింది. అబూ సలేం ఒక అంతర్జాతీయ గ్యాంగ్‌స్టర్ అని, దశాబ్దాల పాటు నేర కార్యకలాపాలకు పాల్పడ్డాడని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. తన సోదరుడి కుటుంబం ఉంటున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరాయ్మిర్ ప్రాంతానికి వెళ్లాలని అతడు తన పిటిషన్‌లో కోరడంపై యూపీ పోలీసులు కూడా ప్రతికూలంగా స్పందించారు. అది మతపరంగా సున్నితమైన ప్రాంతం కావడంతో అక్కడికి వెళ్లడం ప్రమాదకరమన్నారు. పేలుళ్ల ఘటనకు పాల్పడిన అబూసలేం నకిలీ పాస్‌పోర్ట్‌తో పోర్చుగల్‌కు పారిపోయాడు. అక్కడ పోలీసులు అరెస్టు చేయడంతో అతని జాడ వెల్లడయింది. అనంతరం భారత అధికారుల అభ్యర్థన మేరకు అతడికి మరణ శిక్ష విధించరాదని, 25 ఏళ్లకు ఎక్కువ జైలు శిక్ష విధించవద్దనే షరతులతో అతడిని 2005లో భారత్‌కు అప్పగించారు. పేలుళ్లు, బెదిరింపులు, హత్య కేసుల్లో 2015లో అతడికి జీవిత ఖైదు పడింది. నాటి నుంచి మహారాష్ట్రలోని తలోజా సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు.

### వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలు తగిలి

# ఏనుగు మృతి

పెద్దపంజాణి మండలం కోగిలేరు రెవెన్యూ పరిధి కీలపట్ల ఫారెస్టు బీట్‌లో చోటు చేసుకుంది. కల్లుపల్లెకు చెందిన ఈశ్వరయ్య మామిడి తోటలో మగ ఏనుగు మృతి చెంది ఉండటాన్ని తొలుత పశువుల కాపరులు గుర్తించి, అటవీశాఖ సిబ్బందికి సోమవారం సమాచారం అందించారు. చిత్తూరు డీఎఫ్‌వో సుబ్బరాజు, పలమనేరు ఎఫ్ఆర్‌వో నారాయణ అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఆదివారం రాత్రి వన్యమృగాల కోసం కొందరు వేటగాళ్లు విద్యుత్తు తీగలు అమర్చారని, అవి తగిలే ఏనుగు మృతి చెందిందని, దీని వయసు 30 ఏళ్లు ఉంటుందని వారు పేర్కొన్నారు.

### ఈ నెల 24 లేదా 27న

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో వీసీ నిర్వహించనున్నారు. గురువారం ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్లతో, ఈనెల 23న రంగారెడ్డి, మేడ్చల్, ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి.. ఎన్నికల ఏర్పాట్లు, సన్నద్ధతపై చర్చించనున్నారు. ఈనెల 24న లేదా 27న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### సాక్షుల్ని ప్రభావితం చేయొద్దని

# హరీశ్‌రావును ఆదేశించాం : సజ్జనార్

ముందుగానే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. తమ కుమారుడు విదేశాలకు వెళు తున్నందున విచారణ త్వరగా ముగించాలని హరీశ్‌రావు కోరారని, ఆయన అభ్యర్థన మేరకు విచారణ త్వరగా ముగించామని పేర్కొన్నారు. మరోవైపు సాక్షుల్ని ప్రభావితం చేయొద్దని, కేసుకు సంబంధించి ఎవరినీ కలవవద్దని హరీశ్‌రావును ఆదేశించామని సజ్జనార్ మీడియాకు వెల్లడించారు.

### భార్యాభర్తల గొడవలు..

# కోర్టుల్ని యుద్ధభూములుగా చేసుకోవద్దు : సుప్రీంకోర్టు

చేస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో త్వరితగతిన పరిష్కారం కోసం మధ్యవర్తిత్వ మార్గాన్ని అనుసరించాలని సూచించింది. ఈ విధానం ద్వారా చాలా కేసుల్లో సానుకూల ఫలితాలు వస్తున్నట్లు తెలిపింది. పెళ్లి చేసుకుని కేవలం 65 రోజులే కలిసి ఉండి, పదేళ్లుగా దూరంగా ఉంటున్న ఓ జంటకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ వివాహ బంధం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైందని పేర్కొంటూ.. ఆర్టికల్? 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించి విడాకులు మంజూరు చేసింది.

### తెలంగాణకు మరో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు

# కేంద్రం ఆమోదం

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మండలం ఇందారం, చెన్నూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యెల్లంపేట, చెంగిచెర్లలో ఈ అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణలో ఈ 6 కొత్త అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటుకు మొదటి విడత కింద 70 శాతం నిధులు రూ.8.26 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అటవీ ముఖ్య సంరక్షణాధికారిణి డాక్టర్ సి.సువర్ణ వెల్లడించారు. ఈ నిధులు తెలంగాణ అటవీ శాఖ పరిధిలోని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ద్వారా వినియోగించనున్నట్లు తెలిపారు. నగరాలు, పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడటం, కాలుష్యం తగ్గించడం, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

# ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం

### బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం

**విశ్వం వాయిస్ న్యూస్ :** కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లయ్ విభాగంలో రూ.366 కోట్ల మేర అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా మరికొన్ని వివరాలు వెల్లడించింది. ఈ విభాగంలో సిబ్బంది బదిలీల సందర్భంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఒక్కో పోస్ట్‌కు రూ.7లక్షల నుంచి రూ.కోటి వరకు లంచాలు తీసుకున్నారంటూ తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాసింది. 340 మంది అధికారుల బదిలీలు-పోస్టింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఈ లంచం డబ్బును రియల్ ఎస్టేట్, విదేశాల్లో ఆస్తుల కొనుగోలు, బులియన్?లో పెట్టుబడుల కోసం ఉపయోగించినట్లు లేఖలో ప్రస్తావించింది. 2025 ఏప్రిల్?లో బ్యాంకు మోసం కేసులో దర్యాప్తు సందర్భంగా ఈ అవకతవకలు బయటకువచ్చాయని వెల్లడించింది. ఈ క్రమంలో తమిళనాడు మంత్రి కెఎన్ నెహ్రూ, ఆయనతో సంబంధం ఉన్న కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయి. లంచాలు తీసుకునే సమయంలో జరిగిన వాట్సప్ చాట్స్, కొన్ని పత్రాలు, ఫొటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా రాసిన లేఖలో పేర్కొంది. మంత్రి, ఇతరులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈడీ చెన్నై జోనల్ ఆఫీస్ నుంచి చీఫ్ సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్‌కు లేఖలు వెళ్లాయి. గతంలోనూ ఈ అవినీతి వ్యవహారంలో మంత్రి పేరును ప్రస్తావిస్తూ తమిళనాడు ప్రభుత్వానికి ఈడీ లేఖలు రాసింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. ఈ ఆరోపణలను తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని వెల్లడించారు.

# 12వేల మంది పోలీసులు.. 72 గంటలు

### గ్యాంగ్‌స్టర్లపై 'ఆపరేషన్ ప్రహార్'

**విశ్వం వాయిస్ న్యూస్ :** గ్యాంగ్‌స్టర్లు, సంస్థాగత నేరముఠాలపై పంజాబ్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ ప్రహార్' పేరుతో 72 గంటల పాటు దాదాపు 12 వేలమంది సిబ్బందితో విస్తృత స్థాయి ఆపరేషన్ ప్రారంభించినట్లు పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. దాదాపు 1,200 మంది అనుమానితులను లక్ష్యంగా చేసుకుని, 2 వేల ప్రదేశాలలో దాడులు నిర్వహిస్తున్నామని డీజీపీ వెల్లడించారు. తమ నిఘా వర్గాలు అందించిన సమాచారంతో ఈ సిండికేట్ల నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంజాబ్‌ను పూర్తిగా నేర రహితంగా మార్చాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్‌లో పెరుగుతోన్న గ్యాంగ్‌స్టర్ సంస్కృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాలను నిర్మూలించాలని.. ప్రజా భద్రతకు ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు 'ఆపరేషన్ ప్రహార్'ను చేపట్టారు.

# ఎడిటర్ వాయిస్

## టీడీపీ సీనియర్ల మనసు లాగేస్తోందా?

నిజానికి రాజకీయాల్లో ఎవరైనా చివరి ఊపిరి దాకా కొనసాగుతారు రాజకీయాలకు వయసుతో సంబంధం లేదని చెబుతారు. తెలుగుదేశం పార్టీ వయసు దాదాపుగా 45 ఏళ్ళు, ఈ మార్చికి 44 ఏళ్ళు నిండి 45వ పడిలోకి పార్టీ అడుగు పెడుతుంది. ఇక ఆ పార్టీ పెట్టినపుడు కొత్తగా చేరిన యువ నేతల వయసు పాతికేళ్ళుగా ఉంటే ఇపుడు వారంతా ఏడు పదులకు చేరువలో ఉన్నారు. టీడీపీ తొలి టికెట్ ని అన్న ఎన్టీఆర్ నుంచి అంది పుచ్చుకుని గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టిన యంగెస్ట్ బ్యాచ్ ఈ రోజు టీడీపీలో మోస్ట్ సీనియర్ బ్యాచ్ గా మారారు. ఇక వారిలో ఇపుడు కొత్త ఆలోచనలు కలుగుతున్నాయట. వారంతా ఒక్కటే మాట్లాడుతున్నారు.

**రిటైర్ అవుతామంటూ :**

టీడీపీలో సీనియర్ నేతలు అంతా ఒక్కటే పోరు పెడుతున్నారు. తాము రిటైర్ అయిపోతామని అంటున్నారు. ఒకరిద్దరు కాదు ఏపీ వ్యాప్తంగా అదే మాటగా ఉంది. టీడీపీలో సీనియర్ల పదవీ విరమణ జాబితా కనుక చూస్తే కొండవీటి చాంతాడు మాదిరిగా ఉంది. వీరంతా రిటైర్ అయితే మాత్రం భారత దేశ రాజకీయాల్లోనూ అందులోనూ ఒక ప్రాంతీయ పార్టీలో ఇంత పెద్ద ఎత్తున పక్కకు తప్పుకున్న నాయకులు ఉండరేమో అన్న చర్చ కూడా సాగుతోంది.

**అన్నీ గమంచిన మీదటనే :**

నిజానికి రాజకీయాల్లో ఎవరైనా చివరి ఊపిరి దాకా కొనసాగుతారు రాజకీయాలకు వయసుతో సంబంధం లేదని చెబుతారు. కానీ టీడీపీ సీనియర్లు మాత్రం వయసు అయిపోయిందని అంటూ పక్కకు తప్పుకోవాలని చూస్తున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయని అంటున్నారు. ముందుగా ఒక కారణం తీసుకుంటే వచ్చే ఎన్నికల నాటికి పూర్తిగా యంగర్ జనరేషన్ కే టికెట్లు ఇస్తారు అని ప్రచారంలో ఉంది. నారా లోకేష్ మరింత పటిష్టమైన నాయకత్వం స్థాయిలోకి వస్తారని ఆయన టీం అన్నది తయారు అవుతుందని అంటున్నారు.

**వ్యూహాత్మకంగా ఆలోచనలతో :** దాంతో తాముగా తప్పుకుంటే బెటర్ అన్నదే సీనియర్ల ఆలోచనగా చెబుతున్నారు. అదే సమయంలో తాము చంద్రబాబు వద్ద ఎలా ఒక కీలక బృందంగా ఉన్నామో అలాగే నారా లోకేష్ వద్ద తమ వారసులను కూడా చేరిస్తే మరో నాలుగు దశాబ్దాలకు సరిపడ రాజకీయం తమ ఇంటికే అంది వస్తుందని వ్యూహాత్మకమైన ఆలోచనలతో కూడా ఈ పదవీ విరమణ పాట పాడుతున్నారని అంటున్నారు. ఇక ఇల్లు ఉండగానే చక్కబెట్టుకోమని ఒక సామెత ఉంది. రాజకీయాల్లో ఉన్న వారికి ఇది పదే పదే గుర్తుకు వచ్చే అచ్చమైన సామెత. అందుకే అంతా రిటైర్మెంట్ అంటున్నారు.

**వీరంతా రెడీనట :** తాజాగా నర్సీపట్నంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు డెబ్బయ్యేళ్ళు వచ్చాయని తాను రాజకీయాల నుంచి విరమించుకుంటాను అని వేదిక మీద నుంచే చెప్పేశారు. ఇక చాలు తన రాజకీయం అని కూడా వైరాగ్య ధోరణిలో అనేశారు. అయ్యన్న కుమారుడు విజయ్ పాత్రుడికి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇప్పించుకోవాలని ఆయన చూస్తున్నారు అని ప్రచారంలో ఉంది. అలాగే భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు సైతం వచ్చే ఎన్నికల నాటికి ఏడు పదుల వయసుకు చేరువ అవుతారు, ఆయన సైతం కుమారుడి కోసమే చూస్తున్నారు. ఈ జాబితాలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కిమిడి కళా వెంకటరావు, దాడి వీరభద్రరావు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పలువురు కీలక నేతలు ఉన్నారు ముకుమ్మడిగా పదవీ విరమణ : రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతీ జిల్లాలో ఈ తరహా నేతలు అనేక మంది టీడీపీలో ఉన్నారు. ఒక అంచనాగా వేసుకున్న లెక్క చూస్తే కనుక కనీసంగా ముప్పయి నుంచి నలభై మంది దాకా సీనియర్ నేతలు 2029లో మూకుమ్మడిగా పదవీ విరమణ చేస్తారు అని ప్రచారం సాగుతోంది. అంతే సంఖ్యలో వారసులు కూడా ఎంట్రీ ఇస్తారని కూడా వినిపిస్తోంది. మరి టీడీపీ హైకమాండ్ వీటిని ఏ విధంగా చూస్తుంది ఏ విధంగా వ్యవహరిస్తుంది అన్నదే అసలైన చర్చగా ఉంది.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## నిశా వలలో విద్యాశాఖాధికారులు

**రూ.45 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన ఏడీ, సీనియర్ అసిస్టెంట్**
**ఏడీ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్‌బాషా**



**మదనపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ ఇద్దరు విద్యాశాఖ అధికారులు పట్టుబడ్డారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రూ.45 వేలు లంచం తీసుకుంటుండగా విద్యాశాఖ ఏడీ రాజశేఖర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా (అలియాస్ మున్నా)లను సోమవారం అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సీతారామారావు కథనం మేరకు.. గుర్రంకొండ మండలం ఏబీసీ పాఠశాల కరస్పాండెంట్, అన్‌ఎయిడెడ్ స్కూల్స్ ఫెడరేషన్ (యూపీఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు శేషాద్రినాయుడికి అప్పర్ ప్రైమరీ స్కూల్‌ఉంది. ఈ పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ గతేడాది సెప్టెంబరులో దరఖాస్తు చేశారు. అందు కోసం రూ.20 వేల చలానా కట్టారు. ఆ దస్త్రం డీవైఈఓ కార్యాలయం నుంచి డీఈఓ కార్యాలయానికి చేరింది. దాన్ని ఆర్జేడీ కార్యాలయానికి పంపాలంటే రూ. 60 వేలు ఇవ్వాలంటూ శేషాద్రినాయుడిని పిలిచి జిల్లా విద్యాశాఖ ఏడీ రాజశేఖర్ డిమాండ్ చేశారు. శేషాద్రినాయుడు వారితో మాట్లాడి రూ.45 వేలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. నగదు ఇవ్వడం ఆలస్యం కావడంతో దరఖాస్తును తిరిగి డీవైఈవో కార్యాలయానికి తిప్పి పంపారు. నగదు ఈ నెల 19వ తేదీ లోపు ఇస్తేనే దస్త్రం ముందుకు కదులుతుందని చెప్పారు. నగదు ఇవ్వడం ఇష్టం లేని శేషాద్రినాయుడు కడప అనిశా అధికారులను సంప్రదించారు. వారి ప్రణాళిక ప్రకారం ఆయన రూ.45 వేలు తీసుకుని ఏడీ వద్దకు వెళ్లగా.. నగదు సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా ఎలియాస్ మున్నాకు ఇవ్వాలని చెప్పడంతో అప్పగించారు. ఆ తర్వాత ఇద్దరూ నగదు లెక్కిస్తుండగా అనిశా అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసి నెల్లూరు ఏసీబీ కోర్టుకు అప్పగిస్తామని డీఎస్పీ తెలిపారు. డీఈవోతో పాటు అధికారులందరికీ నగదు ఇవ్వాలంటూ ఏడీ రాజశేఖర్ డిమాండ్ చేశారని బాధితుడు శేషాద్రినాయుడు ఆరోపించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారిస్తామని అనిశా అధికారులు తెలిపారు. కర్నూలులోని అతని ఇంట్లోనూ అధికారులు సోదాలు చేశారు.

## అనుమానంతో భార్యను అంతమొందించాడు..

**గొంతు కోసి.. రోకలిబండతో మోది.. కూతుర్నీ చంపాలనుకున్నాడు**
**తప్పించుకున్న కుమారుడు.. నిందితుడూ ఆత్మహత్యాయత్నం**



**సిద్దిపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కడదాకా కలిసి ఉంటానని ప్రమాణం చేసినవాడే అనుమానంతో ఆలిని కడతేర్చాడు. కడుపున పుట్టిన పిల్లల్నీ కర్కశంగా అంతమొందించాలని ప్రయత్నించాడు. ఈ దాడిలో కుమార్తె చావుబతుకుల్లో ఉండగా, కుమారుడు అప్రమత్తమై తప్పించుకున్నాడు. దారుణానికి ఒడిగట్టిన వ్యక్తి కూడా ఆత్మహత్యకు యత్నించాడు. బాధిత కుటుంబ సభ్యులు, సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ సోమవారం ఘటన వివరాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ధూళ్మిట్ట మండలం బెక్కల్‌కు చెందిన దున్న పోతుల ఎల్లయ్యకు 18 ఏళ్ల క్రితం మేనమరదలు శ్రీలత(40)తో వివాహమైంది. వారికి పదహారేళ్ల లోపు వయసున్న కుమార్తె హర్షిత, కుమారుడు అజయ్ ఉన్నారు. పదేళ్ల నుంచి భార్య ప్రవర్తనపై ఎల్లయ్య అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై దంపతుల మధ్య గతంలో తగాదాలు జరిగితే పెద్దలు సర్దిచెప్పారు. అయినా అనుమానం పెనుభూతంగా మారగా ఎల్లయ్య కోపంతో మొత్తం కుటుంబాన్ని అంతమొందించాలనుకున్నాడు.

**కూతుర్నీ కర్కశంగా..**

వేర్వేరుచోట్ల చదువుకునే పిల్లలిద్దరూ సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఇంటికొచ్చారు. ఇదే అదనుగా భావించిన ఎల్లయ్య ఆదివారం అర్ధరాత్రి దాటాక నిద్రలో ఉన్న భార్య శ్రీలత గొంతును కత్తితో కోసి హత్య చేశాడు. పక్కగదిలో నిద్రిస్తున్న కుమార్తెపైనా దాడి చేశాడు. చనిపోలేదని తెలుసుకొని రోకలిబండతో తలపై మోదాడు. అంతటితో ఆగకుండా పురుగులమందు తాగించాడు. ఇది గమనించిన కుమారుడు కేకలు వేస్తూ బయటకు పరుగెత్తాడు. బంధువు సురేశ్‌కు సమాచారం అందించాడు. ఆయన పరుగెత్తుకొచ్చేసరికి ఎల్లయ్య పురుగుమందు తాగుతుండగా అడ్డుకున్నారు. తర్వాత నిందితుడు కత్తితో గొంతు కోసుకోవడానికి యత్నించగా పోలీసులు ఆపారు. ప్రస్తుతం హర్షిత పరిస్థితి విషమంగా ఉంది. తాను బాగా చదువుతున్నానని.. మంచి మార్కులతో పదో తరగతి పాసవుతానని చెప్పేదని గుర్తు చేసుకుని బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. శ్రీలత తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొండగట్టులో క్వాలిస్ కారు బోల్తా.. 12 మందికి గాయాలు

**విశ్వం వాయిస్ న్యూస్ :** జగిత్యాల జిల్లా కొండగట్టు సమీపంలో క్వాలిస్ కారు బోల్తా పడింది. ఈ ఘటనలో 12 మంది గాయపడ్డారు. భక్తులు ఆంజనేయస్వామి దర్శనం కోసం వెళ్తుండగా వాహనం అదుపు తప్పి లోతైన కాలువలో పడిపోయింది. దీంతో క్వాలిస్ కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదానికి గురయ్యారు. గమనించిన స్థానికులు భక్తులను బయటకు తీసుకొచ్చారు. వారిని జగిత్యాల ఆస్పత్రికి తరలించారు.

## కంటైనర్-కారు ఢీ

**నలుగురి దుర్మరణం.. ముగ్గురికి తీవ్రగాయాలు**



**భైంసా, విశ్వం వాయిస్ న్యూస్ :** నిర్మల్ జిల్లా భైంసాలోని సత్‌పూల్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కంటైనర్, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బంధువులను పరామర్శించేందుకు కారులో హైదరాబాద్ వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులను కుబీరు మండలం కుప్టీ గ్రామానికి చెందిన భోజరాం పటేల్ (42), రాజన్న (60), బాబన్న (70), కారు డ్రైవర్? వికాస్ (35)గా గుర్తించారు. క్షతగాత్రుల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగాధర్ ఉన్నారు. ఆయన తలకు తీవ్రగాయాలు కావడంతో నిజామాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను భైంసా ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు.

## సిమ్‌కార్డు తీసుకొనేటప్పుడు జాగ్రత్త..

**కొత్త తరహా మోసం వెలుగులోకి..**

**విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్త సిమ్ కార్డు తీసుకుందామనో.. వేరే నెట్‌వర్క్‌కు మారేందుకు పోర్ట్ అవుదామనో సిమ్‌కార్డులు విక్రయించే డీలర్ వద్దకు వెళుతున్నారా అయితే, కాస్త అప్రమత్తంగా ఉండండి. ఫింగర్ ప్రింట్, ఐరిస్ స్కాన్ సరిగా జరగలేదని మిమ్మల్ని మళ్లీ అడిగితే అనుమానించండి. లేదంటే మీకే తెలీకుండా మీ పేరు మీద సిమ్ కార్డు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కే ప్రమాదం ఉంది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఇటీవల జరిగిన ఓ ఉదంతమే ఇందుకు ఉదాహరణ. జోధ్‌పూర్‌లోని బస్ని పోలీసులు ఓ సైబర్ నేరానికి సంబంధించి దర్యాప్తు చేస్తుండగా.. వారికి ఓ మొబైల్ నంబర్ దొరికింది. తీరా ఆ నంబర్ గురించి ఆరా తీస్తే అది మురాద్ ఖాన్ పేరుతో ఉండడాన్ని గుర్తించారు. దీంతో అతడిని పోలీసులు సంప్రదించారు. తీరా వెళ్లి చూస్తే అతడు సంగారియా ప్రాంతంలో నివసిస్తున్న ఓ వెల్డర్. మోసాన్ని అతడికి వివరించారు. 'నీ పేరుతో లక్షలాది రూపాయలు సైబర్ మోసాలు జరిగాయి. సిమ్ కార్డు నీ పేరు మీదే ఉంది. ఆ నంబర్ ఇదే' అంటూ పోలీసులు చూపించడంతో ఆశ్చర్యపోవడం మురాద్ వంతైంది. అంతలోనే తేరుకుని అసలు ఆ నంబరే తనది కాదని పోలీసులకు మొరపెట్టుకున్నాడు. దీంతో బాధితుడి నుంచి ఫిర్యాదు తీసుకుని ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. దీంతో ఈ కేసు ఇంకో మలుపు తీసుకుంది. తాను వాడుతున్న సిమ్‌కార్డు నెట్‌వర్క్ సరిగా రాకపోవడంతో 2024 ఫిబ్రవరి 18న మొబైల్ నంబర్ పోర్టబిలిటీ ద్వారా వేరే నెట్‌వర్క్‌కు మారినట్లు పోలీసులకు చెప్పాడు. ఇందుకోసం సంగారియా పోలీస్ ఔట్‌పోస్ట్‌కు దగ్గర్లోని సిమ్ కార్డు విక్రయదారుడు ప్రకాశ్ భిల్‌ను సంప్రదించినట్లు తెలిపాడు. సిమ్ తీసుకునే క్రమంలో తన వద్ద అతడు రెండుసార్లు ఫొటో, ఫింగర్ ప్రింట్‌ను తీసుకున్నాడని తన ఫిర్యాదు పేర్కొన్నారు. అలా తీసుకున్న వివరాలతో ఇంకో సిమ్‌కార్డు వేరొకరికి విక్రయించి ఉండొచ్చని పోలీసులు ఓ నిర్ణయానికి వచ్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిమ్‌కార్డు డీలర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. అమాయకుల పేరుతో సిమ్‌కార్డులను తీసుకుని వారికే తెలీకుండా మోసాలకు పాల్పడుతున్నారని, దీని వెనుక పెద్ద ముఠానే ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## విద్యార్థినిపై అత్యాచారం.. ఎస్సైకి పదేళ్ల జైలు

**గుంటూరు జిల్లా ప్రత్యేక కోర్టు తీర్పు**

**నిందితుడికి అనుకూలంగా వాంగ్మూలమిచ్చిన మహిళా ఎస్సైపైనా చర్యలకు ఆదేశం**

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో ఓ విద్యార్థినిని పరిచయం చేసుకుని.. వివాహం చేసుకుంటానని నమ్మించి, ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన బాపట్ల జిల్లా అమృతలూరు ఎస్సై కుంచాల రవితేజ (30)కు పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ గుంటూరు జిల్లా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఆర్.శరత్‌బాబు సోమవారం తీర్పు వెలువరించారు. నిందితుడికి అనుకూలంగా వాంగ్మూలమిచ్చిన మహిళా ఎస్సై రోజాలతపై శాఖాపరమైన విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీని ఆదేశించారు. కేసు పూర్వాపరాలివీ.. పల్నాడు జిల్లా రెంటచింతల మండలానికి చెందిన ఓ విద్యార్థిని బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసింది. ఎయిమ్స్‌లో ఉద్యోగ పరీక్ష కోసం సన్నద్ధమవడానికి గుంటూరు నగరంలోని ఓ మహిళా వసతిగృహంలో ఉండేది. అప్పట్లో గుంటూరు నగరంలోని నగరంపాలెంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కుంచాల రవితేజ ఆమెను సామాజిక మాధ్యమంలో పరిచయం చేసుకున్నాడు. వివాహం చేసుకుంటానని నమ్మించి నగరంపాలెం పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఓ గదికి తీసుకెళ్లాడు. అనంతరం విజయవాడలోని హోటల్ గదికి తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. తర్వాత ఆమె గర్భవతి కావడంతో అబార్షన్ చేయించాడు. కొన్నాళ్ల తర్వాత మరో మహిళను వివాహం చేసుకోవడానికి సిద్ధం కావడంతో ఆమె అతణ్ని నిలదీసింది. తన స్థాయి, సామాజికవర్గం వేరని రవితేజ తనను బెదిరించారంటూ 2023 మే 7న బాధితురాలు నగరంపాలెం పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేసింది. దీంతో అత్యాచారం, మోసం, కులదూషణ తదితర నేరాల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి కేసు దర్యాప్తు చేసి, ఛార్జిషీట్ వేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోబినా బేగం ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నేరం రుజువు కావడంతో ఎస్సై రవితేజకు పదేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ జడ్జి శరత్‌బాబు సోమవారం తీర్పు చెప్పారు.

**మహిళా ఎస్సైపైనా చర్యలకు ఆదేశం**

గుంటూరు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కె.రోజాలతపై శాఖాపరమైన దర్యాప్తు జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశిస్తూ న్యాయమూర్తి తీర్పులో ఆదేశించారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న రోజాలతను సాక్షిగా కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణలో ఆమె ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంతో పాటు, నిందితుడికి అనుకూలంగా వాంగ్మూలం ఇచ్చారని కోర్టు అభిప్రాయపడింది.

# సక్సెస్ వాయిస్

**11 ఏళ్ల వయసులోనే ఇన్ఫెక్షన్..**

## అదే ఆమెను పారిశ్రామికవేత్తగా మార్చింది..

లుంబినీ ప్రావిన్స్‌లోని తిలోత్తమ మునిసిపాలిటీ-1కి చెందిన అంజు థాపాకు 11 ఏళ్ల వయసులో మొదటి పీరియడ్ వచ్చింది. స్థానిక సంప్రదాయం ప్రకారం ఆమె తొమ్మిది రోజుల పాటు గోశాలలో విడిగా నివసించవలసి వచ్చింది. రక్తస్రావం అడ్డుకోవడానికి గుడ్డలను ఉపయోగించారు. మురికి గుడ్డ ముక్కలను పదే పదే ఉపయోగించడం వల్ల ఆమెకు ఇన్ఫెక్షన్ సోకింది. అప్పుడే అంజు థాపాకు ప్యాడ్స్ తయారు చేయాలని ఆలోచన వచ్చింది. చిన్నతనంలో ఏం చేయలేకపోయింది. కానీ పెళ్లైన తర్వాత భర్త సాయంతో అనుకున్నది చేసి పారిశ్రామికవేత్తగా మారింది. " పెళ్లైన తర్వాత నేను స్థానిక మార్కెట్?లో లభించే అన్ని రకాల శానిటరీ ప్యాడ్?లను ప్రయత్నించాను. కానీ అవి సరిగా లేవు" అని థాపా పేర్కొన్నారు. సౌదీ అరేబియాలో ఉద్యోగం చేస్తున్న భర్త ప్రకాష్?తో థాపా తన సమస్యను పంచుకుంది. అతను ఆమెకు అక్కడ నుంటు పునర్వినియోగపరచదగిన శానిటరీ ప్యాడ్‌ల పంపించాడు. అవి స్థానిక మార్కెట్లో లభించే వాటి కంటే మెరుగ్గా ఉన్నాయని అంజు థాపా చెప్పారు. ఎటువంటి అలెర్జీ రాలేదన్నారు. థాపా గర్భం దాల్చడంతో బ్యాంకు ఉద్యోగాన్ని వదులుకోవాల్సి వచ్చింది. దీంతో ఇంట్లో ఉంటూ తను అనుకున్న వ్యాపారాన్ని ప్రారంభించాడనికి కసరత్తు మొదలు పెట్టింది. ట్యుటోరియల్స్ విని ప్యాడ్‌లను తయారు చేయడం నేర్చుకుంది. మొదట్లో స్థానికంగా లభించే మెటీరియల్స్ తో ప్యాడ్స్ తయారు చేసింది. ఆమె రెండు సంవత్సరాల ప్రయత్నంలో ప్యాడ్స్ తయారీలో నైపుణ్యం సాధించింది. 2019లో ఆమె శానిటరీ ప్యాడ్‌లను తయారు చేయడానికి తన సొంత ఫ్యాక్టరీని ఏర్పాటు చేసింది. ఆమె రూ.2.5 మిలియన్లు వెచ్చించి ఏడు యంత్రాలను కొనుగోలు చేసింది. చైనా, బంగ్లాదేశ్ నుంచి ముడి పదార్థాలను కొనుగోలు చేసింది. థాపా తన ఫ్యాక్టరీలో నలుగురు మహిళలు పనిచేస్తున్నారు. ఆమె భర్త ప్రకాష్ తన వ్యాపారాన్ని విస్తరించడంలో సహాయం చేయడానికి సౌదీ అరేబియా నుంచి తిరిగి వచ్చాడు. ప్రకాష్ ఉత్పత్తిని విక్రయించడానికి డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నాడు. పునర్వినియోగ ప్యాడ్స్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతోందన్నాడు. యూజ్ అండ్ త్రో శానిటరీ ప్యాడ్‌ల వల్ల కలిగే కాలుష్యంపై అవగాహన పెరగడం కూడా పునర్వినియోగ ఉత్పత్తులకు డిమాండ్ పెరగడానికి కారణమని భార్యాభర్తల చెబుతున్నారు. థాపా ఉత్పత్తులు ఇప్పుడు దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్నాయి. వివిధ స్థానిక సంస్థలు, ఆరోగ్య సంస్థలు, మహిళా సంఘాల అభ్యర్థన మేరకు పునర్వినియోగ ప్యాడ్‌లను తయారు చేయడంలో మహిళలకు నేర్పించడానికి ఆమె వివిధ జిల్లాలకు కూడా వెళ్తున్నారు. అంజు థాపా విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగారు.

**ఇడ్లీ, దోశ పిండి అమ్మి**

## రూ.2000 కోట్లకు అధిపతిగా మారాడు..




అతని తండ్రి రోజుకు రూ.10 సంపాదించేవాడు. కానీ అతను మాత్రం రూ. 2,000 కోట్ల విలువైన సామ్రాజ్యానికి అధిపతిగా మారాడు. అతనే ముస్తఫా పీసీ. కఠిక పేదరికం నుంచి వచ్చి వేల కోట్లు సంపాదించిన ముస్తఫా పీసీ జీవితం అందరికి ఆదర్శం. "నా తండ్రి రోజుకు 10 రూపాయలు సంపాదించాడు" అని అతను ది నియాన్ షో పాడ్‌కాస్ట్ హోస్ట్ సిద్ధార్థ అహ్లువాలియాతో చెప్పాడు. ముస్తఫా పీసీ పదేళ్ల వయసులో అతను తన తండ్రికి పొలంలో కట్టెలు సేకరించడం సహాయం చేయడంతో తన పనిని ప్రారంభించాడు. ఆ తర్వాత చదువుపై దృష్టి పెట్టాడు. కష్టపడి చదివి నేషనల్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్ నుండి కంప్యూటర్ సైన్స్?లో పట్టా పొందారు. తర్వాత ఎలక్ట్రానిక్ వస్తువుల దిగ్గజం మోటరోలాతో కొన్నాళ్లు పనిచేశాడు. అతని డిగ్రీ తర్వాత అతను దుబాయ్‌లోని సిటీ బ్యాంక్‌లో ఉద్యోగం చేశాడు. కొన్ని సంవత్సరాల తర్వాత ముస్తఫా ఇండియాకు వచ్చాడు. అంతేకాదు బెంగళూరులోని ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ పూర్తి చేశాడు. బెంగళూరు ఐఐఎంలో చదువుతున్నప్పుడు ముస్తఫా తన బంధువులతో కలిసి దోసె, ఇడ్లీ పిండి తయారీ కంపెనీని ప్రారంభించాడు. ఐడీ ఫ్రెష్ అనే కంపెనీ 2005లో రూ. 50,000 సీడ్ క్యాపిటల్?తో ప్రారంభించాడు. మొదట్ల వారి బిజినెస్ చాలా నెమ్మదిగా సాగింది. అయినా వారి ప్రయత్నం మాత్రం ఆపలేదు. ప్రారంభంలో వారి కంపెనీ రోజుకు కేవలం 10 ప్యాకెట్ల పిండిని విక్రయించేది. కానీ క్రమంగా వారి బిజినెస్ పెరిగింది. వారి బిజినెస్ 10 ప్యాకెట్ల నుంచి 10 వేల ప్యాకెట్లకు చేరుకుంది. నేడు కంపెనీ రూ. 479 కోట్ల వార్షిక లాభంతో హోమ్ మేడ్ ఫుడ్ ఐటమ్ దిగ్గజంగా ఎదిగింది. ముస్తఫా సరసమైన ధరకు తాజాగా ఇంట్లో తయారు చేసిన ఉ వండడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల అమ్ముతున్నారు. ఐడీ ఫ్రెష్ దేశంలో ప్రముఖ బ్రాండ్ గా ఎదిగింది. తన కంపెనీతో పాటు ముస్తఫా పీసీ కూడా వ్యాపారవేత్తగా ఎదిగారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చెయ్యాలి

**దళిత యువకుడుపై అగ్రకులాలకు కొంతమంది దాడి అమానుషం - ఘటనకు బాధ్యులైన నిందితులను అరెస్టు చెయ్యాలి**
**- బాధితుడికి న్యాయం జరిగే వరకు ఎస్సీ కమిషన్ అండగా ఉంటాం..**
**- పోలీసు అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్**



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గం, చాగల్లు మండలం మల్లవరం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కోడిపందాల నిర్వహణ లో భాగంగా ఈ పండుగలో వాడపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు గెల్లా ఆది నారాయణపై అగ్రకులా లకు చెందిన కొంతమంది అమాను షంగా దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో ఆయనకు తీవ్ర గాయాల య్యాయి. ఈ సంఘటనను పోలీసుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, పోలీసులు ఈ ఘటనను సరిగా పరిగణలోకి తీసు కోకుండా బాధితుడికి ఎలాంటి భరోసా ఇవ్వక నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో బాధితుడు గెల్లా ఆదినారాయణ సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్‌ని కొవ్వూరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై జవహర్ మాట్లాడుతూ, ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రా సిటీస్ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే బాధితుడికి న్యాయం జరిగే వరకు ఎస్సీ కమిషన్ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులు బాధితుడి తరపున నిలబడకుండా, అవతలి వర్గానికి వత్తాసు పలుకుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం అత్యంత దురదృష్టకరమని చైర్మన్ జవహర్ విమర్శించారు. ఈ ఘటనను తీవ్రమైన దళిత అన్యాయంగా పరిగణలోకి తీసుకుని, బాధ్యులైన పోలీసు అధికారులు,ఎస్సై నుంచి డిఎస్పీ స్థాయి వరకు ఎవరైతే నిర్లక్ష్యం వహించారో వారిపై తక్షణమే సస్పెన్షన్ చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రహదారి భద్రతలపై ప్రజలకు

# అవగాహన ర్యాలీలు నిర్వహించాలి

**- బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి**
**- జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ఒక ప్రకటనలో విడుదల చేశారు. జిల్లా అంతట వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు మరియు అవగాహన ర్యాలీలు నిర్వహించాలి అని ఎస్పీ ఒక ప్రకటనలో వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత మైన ప్రయాణాలు చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతి వేగం, నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాదకరమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా

# అమలాపురంలో భారీ బైక్ ర్యాలీ

## హెల్మెట్ ధారణ ప్రాణరక్షణకు మార్గం : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురంలో భారీ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఈ ర్యాలీని ప్రారంభించి స్వయంగా బైక్ నడుపుతూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం నింపారు. ఈ ర్యాలీ ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమై ఈదరపల్లి వంతెన, బ్లాక్ బ్రిడ్జి, రెడ్ బ్రిడ్జి మీదుగా క్లాక్ టవర్ సెంటర్ వరకు కొనసాగింది. పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు అతివేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ



ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధారణను అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అడిషనల్ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ‘ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎన్ఫోర్స్మెంట్’ అనే మూడు అంశాలు కీలకమని, ప్రజల్లో అవగాహన పెంపుదలకే పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఆర్టీవో డి.శ్రీనివాసరావు రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని, తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విధుల్లో నిబద్ధతతో ఆదర్శంగా నిలిచిన పలువురిని ఎస్పీ శాలువాలతో సత్కరించారు. ఆర్‌టీసీ డ్రైవర్ పి.రాంబాబు గత 30 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బస్సును సురక్షితంగా నడిపినందుకు, ఆటో డ్రైవర్లు యు.వెంకటేష్, కె.ప్రదీప్ ప్రతిరోజూ యూనిఫాం ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తున్నందుకు సత్కారం అందుకున్నారు. అలాగే నిరంతరం హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలుస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు సిహెచ్. నాగరాజు, పి.బలరామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, టౌన్ సీఐ వీరబాబు, ఎస్బీ సీఐ పుల్లారావు, ఆర్?ఐ బ్రహ్మానందం తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# షాట్స్ వెలిగించే వేళ ప్రమాదం

**మంటల్లో గాయపడ్డ టీవీ9 రిపోర్టర్ వెంకటేష్**
**కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ - పరామర్శించిన సహచర మిత్రులు, పాత్రికేయులు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల యానాం కోకో బీచ్‌లో ఘనంగా నిర్వహించిన సూరసేన యానాం కోకో బీచ్ ఫెస్టివల్ కార్యక్రమంలో అనూహ్య ప్రమాదం చోటుచేసుకుంది. కార్యక్రమంలో భాగంగా షాట్స్ వెలిగించే సమయంలో జరిగిన ప్రమాదవశాత్తు మంట చెలరేగి, టీవీ9 రిపోర్టర్ వెంకటేష్ భుజానికి తీవ్ర గాయం అయ్యింది. ఫెస్టివల్ కవరేజ్‌లో పాల్గొన్న వెంకటేష్ విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో అక్కడున్నవారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన నిర్వాహకులు, సహచరులు ఆయన్ను ప్రథమ చికిత్స అనంతరం హుటాహుటీనా కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. డాక్టర్ల సూచనల మేరకు వెంకటేష్‌కు భుజంపై ఏర్పడిన మంట గాయానికి తగిన వైద్య చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వార్త తెలియగానే టీవీ9 సహచరులు, ఇతర మీడియా సంస్థలకు చెందిన పాత్రికేయులు, మిత్రులు కిమ్స్ ఆస్పత్రికి చేరుకుని వెంకటేష్‌ను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ ఘటన పాత్రికేయ వర్గాల్లో కలకలం రేపింది. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల్లో భద్రతా ప్రమాణాలు మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరుతున్నారు. ప్రమాదానికి గురైన టీవీ9 రిపోర్టర్ వెంకటేష్ త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ విధుల్లో చేరాలని మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.

# సినిమా స్టైల్‌లో వ్యక్తి కిడ్నాప్..

## అంతే ఫాస్ట్‌గా పోలీసుల రియాక్ట్.. కట్ చేస్తే..!

ఒక్కసారిగా సినిమా స్టైల్లో మహీంద్రా థార్ వాహనం రోడ్డుపైకి దూసుకొచ్చింది.. అందులో నుంచి బిలబిలమంటూ నలుగురు వ్యక్తులు దిగారు.. అక్కడే రోడ్డు పక్కన ఉన్న ఓ వ్యక్తిని పట్టుకుని ఈడ్చుకెళ్ళి వాహనంలోకి బలవంతంగా ఎక్కించారు. ఈ వ్యవహారాన్ని గమనించిన స్థానికులు ఎవరో కారులో వ్యక్తిని కిడ్నాప్ చేసినట్టు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఒక్కసారిగా సినిమా స్టైల్లో మహీంద్రా థార్ వాహనం రోడ్డుపైకి దూసుకొచ్చింది.. అందులో నుంచి బిలబిలమంటూ నలుగురు వ్యక్తులు దిగారు.. అక్కడే రోడ్డు పక్కన ఉన్న ఓ వ్యక్తిని పట్టుకుని ఈడ్చుకెళ్ళి వాహనంలోకి బలవంతంగా ఎక్కించారు. ఈ వ్యవహారాన్ని గమనించిన స్థానికులు ఎవరో కారులో వ్యక్తిని కిడ్నాప్ చేసినట్టు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అంతే ఇక పోలీసులు ఛేజింగ్ మొదలెట్టారు. చివరకు థార్ వాహనాన్ని ఆపి నలుగురు కిడ్నాపర్లను, కిడ్నాప్?కు గురైన వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. నగదు లావాదేవీల వ్యవహారమే కిడ్నాప్‌కు కారణమని పోలీసులు తేల్చారు. మార్కాపురం జిల్లాలో పట్టపగలే కిడ్నాప్ కలకలం రేపింది. గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులో బాల అంకయ్య అనే వ్యక్తిని మహీంద్ర థార్ వాహనంలో వచ్చిన నలుగురు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. అక్కడే ఉన్న కొంతమంది వ్యక్తులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో రాచర్ల ప్రాంతంలోని కంభం రహదారిలో కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగదు లావాదేవీల విషయంలో తలెత్తిన వివాదం వల్లే బాల అంకయ్య అనే వ్యక్తిని కిడ్నాప్ చేసినట్లుగా గుర్తించారు. బాధితుడు చెప్పిన వివరాల మేరకు గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామానికి చెందిన బండారు నాగ మోహన్ రావుకు బాల అంకయ్యకు మధ్య నగదు లావాదేవీల వివాదం ఉంది. విషయం కోర్టు దాకా వెళ్ళింది. గతంలో పెద్దల మధ్య కూడా పంచాయతీ జరిగింది. బాల అంకయ్య 4 లక్షల రూపాయల వరకు అప్పు పడగా,



అందులో లక్ష రూపాయలు అప్పు చెల్లించినట్లు కిడ్నాప్?కు గురైన బాల అంకయ్య పోలీసులకు తెలిపాడు. కోర్టులో వివాదం ఉండగా నాగ మోహన్ రావు కుమారుడు మహేష్, అతనితో పాటు వచ్చిన మరో ముగ్గురు వ్యక్తులు కలిసి తనను కిడ్నాప్ చేసినట్లుగా బాధితుడు చెబుతున్నాడు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని, దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. అయితే తీసుకున్న అప్పు విషయం మాట్లాడదామని బాల అంకయ్యను తీసుకెళ్లామని నిందితులు చెబుతున్నారు. పూర్తి విచారణ చేసి అన్ని కోణాల్లో సమాచారం సేకరించిన తర్వాత ఇది కిడ్నాప్ ఘటనా.. కాదా.. ? అనే విషయాన్ని నిర్ధారిస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు బాధితుడి వాంగ్మూలం, నిందితుల వివరణ, అలాగే వాహనం ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న వివరాలను సేకరిస్తున్నారు. మొత్తం నిజానిజాలు తేలిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఐటీడీఏ పరిపాలన అధికారిగా యర్రంశెట్టి రాజు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం ఐటీడీఏ నూతన పరిపాలన అధికారిగా యర్రంశెట్టి రాజు పదవి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం పరిపాలన అధికారి ఛాంబర్ లో ఒంటిగంటకు పదవి బాధ్యతలు స్వీకరించారు. రంపచోడవరం ఐటీడీఏ నూతన పరిపాలన అధికారి యర్రంశెట్టి రాజు మాట్లాడుతూ 2025 జూలై రెండవ తేదిన రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయములో డిప్యూటీ ఎంపీడీవో గా జాయిన్ అవ్వడం జరిగిందని అదేవిధంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశాల మేరకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ పరిపాలన అధికారిగా ఈ రోజు పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది అని ఆయన తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ రకాలైన సమస్యలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాజెక్టు అధికారి ఆదేశాలు ఎప్పటికప్పుడు తుచా తప్పకుండా పనిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు అదేవిధంగా సిబ్బంది ఐటీడీఏ ద్వారా అమలు చేయుచున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి సహకారంతో పనిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఐటీడీఏ పరిపాలన అధికారికి ఐటీడీఏ అధికారులు సిబ్బంది తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి

**విధులకు గైర్హాజరు అయిన సచివాలయ సిబ్బంది**
**విధులలో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలకు ఆదేశాలు**




**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం మండలం భూసిగూడెం పంచాయతీ పరిధిలో గల సచివాలయాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. భూసిగూడెం, మడిచర్ల, వాడపల్లి గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసిన సచివాలయం లో సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదంటూ ప్రజల నుండి పిర్యాదులు రావడంతో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సచివాలయాన్ని సందర్శించారు. అయితే కార్యాలయం పని వేళల్లో సిబ్బంది ఎవరూ హాజరు కాలేదని గుర్తించారు. ప్రభుత్వ కార్యాలయం పని సమయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెలవు నమోదు చెయ్యకుండా అధికారులు విధుల నుండి గైర్హాజరు అయినట్టు నిర్ధారించారు. ఈ ఘటన పై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



### మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి ఆ వెంకటేశ్వర స్వామి

# బుద్ధి, జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నాను

**వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఊరుకోం.. - వాడపల్లి దేవాలయ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగ్గిరెడ్డి విమర్శలు**

**దేవాలయాన్ని అప్రతిష్టపాలు చేయడం కాదు నేరుగా నన్నే ఎదుర్కోండి : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారికి వస్తున్న ఆదరణ, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వ్యక్తిగత కారణాలతో దేవాలయ ప్రతిష్ట దిగజారేలా లేనిపోని ఆరోపణలు చేయడం బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన వాడపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మూడు సార్లు ఎమ్మెల్యే గా పనిచేసిన వ్యక్తి ఇంగిత జ్ఞానం లేకుండా, ఆలయ ప్రతిష్ఠను పట్టించుకోకుండా వ్యవహరిస్తుంటే బాధేస్తుందన్నారు. అంతలా దిగజారి తాము మాట్లాడలేమన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నోటికి వచ్చినట్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. తాను నాలుగోసారి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నానని, మాజీ శాసనసభ్యుడు జగ్గిరెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారని ఆలయ ప్రతిష్టను దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన ఆరోపణలన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ అభివృద్ధికి చేపట్టిన పనులను వివరించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఇంచుమించుగా రూ.43 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 4 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పూర్తిచేశామన్నారు. 14 కోట్ల రూపాయల పనులు జరుగుతూ ఉన్నట్లు తెలిపారు. మరో 26 కోట్ల రూపాయల పనులు త్వరలో మొదలుపెట్టనున్నట్లు7 తెలిపారు. ఇప్పటికే నిధులు మంజూరై టెండర్లు పూర్తవడంతో సదరు పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు.వైసిపి ఐదేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ 18 నెలల కాలంలోనే సుమారు 43 కోట్ల పనులను చేపట్టామన్నారు. ఇక ఆదాయం చూసుకుంటే 2023 -24 సంవత్సరంలో రూ.28,88,56,753 (28కోట్ల88లక్షల56వేల753) కాగా ఖర్చు రూ.26,53,94,978లు (26 కోట్ల 53 లక్షల94వేల978 రూపాయలు) రూపాయలుగా ఉందని మిగిలిందల్లా రెండు కోట్ల ముప్పై లక్షలు మాత్రమేనని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక 2024 - 25 సంవత్సరంలో వచ్చిన ఆదాయం రూ.39,09,63,695 (39 కోట్ల 9 లక్షల 63వేల695), ఖర్చు రూ.32,01,15,481 రూపాయలు గా ఉందని అంటే ఏడు కోట్ల రూపాయలు ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే నిల్వ రావడం జరిగిందన్నారు. బ్యాంకు నిల్వలు చూసుకుంటే వైసిపి ప్రభుత్వంలో రూ.5,48,66,404లు ఉంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేటికి రూ.27,82,28,506లు నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. ఈ 18 నెలల కాలంలోనే ఎంత ఆదాయం వచ్చిందో ఈ లెక్కలు బట్టి తెలుస్తుందన్నారు. గతంలో డిపాజిట్లను చూసుకుంటే 2019 నాటికి రూ.4.50కోట్లు ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.5.27కోట్లు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ 17 నెలల్లోనే రూ.11,48,29,787లు డిపాజిట్లు చేయడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఐదు కోట్లు డిపాజిట్ చేస్తే ఈ 18 నెలల్లోనే 11 కోట్ల రూపాయలకు పైగా డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఇక షాపుల వల్ల ఆదాయం విషయానికొస్తే రూ.2,07,94,568లుగా ఉంటే 25 - 26 సంవత్సరానికి గాను రూ.4,23,31,889లుకు పెరిగిందన్నారు. షాపుల వల్ల ఆదాయం, భూముల వల్ల ఆదాయం, కొబ్బరి చెక్కల వల్ల ఆదాయం, పార్కింగ్ వల్ల ఆదాయం డబల్ అయిందన్నారు. ఒక కొబ్బరి చెక్కల వల్ల వచ్చే ఆదాయమే రూ. 37 లక్షలు వరకు పెరిగిందన్నారు. పార్కింగ్ వల్ల ఆదాయం రూ.43 లక్షల వరకు పెరిగిందన్నారు. షాపుల వల్ల గతంలో రూ.54 లక్షల ఆదాయం ఉంటే రూ.1కోటి 20లక్షల వరకూ ఆదాయం పెరిగిందన్నారు. హుండీల వల్ల ఆదాయం వైసీపీ ప్రభుత్వ హయాంలో నెలకు రూ.52,51,000లుగా ఉంటే కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక హుండీ ఆదాయం రూ.1,87,33,329లు గా పెరిగిందన్నారు. నాలుగు రెట్లు హుండీ ఆదాయం పెరిగిందన్నారు. సంవత్సరానికి ఆదాయం వైసిపి హయాంలో



25,81,60,349లు కాగా 25- 26 సంవత్సరంలో రూ. 40,56,99,604లుగా ఉందన్నారు. ఒక్క ఏడాదిలోనే 14 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం పెరిగిందన్నారు. వైసిపి హయంలో స్వామి వారి కళ్యాణం ఖర్చులు రూ.1,20,74,000లు కాగా కూటమి అధికారంలోకి వచ్చాక 79,09,248లు మాత్రమే అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కన్నా స్వామి వారి కళ్యాణం ఖర్చులు సుమారు రూ. 40 లక్షలు ఖర్చు తగ్గించి ఆదా చేసామన్నారు. ఈ విధంగా కోనసీమ తిరుమల వాడపల్లిని అభివృద్ధి చేస్తూ ఉంటే తట్టుకోలేకపోతున్నారని ఎందుకు ఇబ్బంది పడుతున్నారో అర్థం కావటం లేదన్నారు. గత ఐదేళ్లు రూములు కట్టకుండా గుడ్డి గుర్రం పళ్ళు తోమేరా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం 54 రూములు నిర్మాణంలో ఉన్నాయన్నారు. నాలుగు డార్మెటీరీల నిర్మాణం చేపట్టామన్నారు. రూ.12కోట్లు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే మంత్రి ఆనం చేతుల మీదుగా శంకుస్థాపన చేసి వాటి నిర్మాణం మొదలు పెడతామన్నారు.ఒక ఎమ్మెల్యే కానీ, మంత్రి కానీ, ఆఫీసర్ కానీ వస్తే కూర్చోవడానికి ఒక్క రూము కూడా నిర్మించకుండా గత వైసిపి ప్రభుత్వంలో ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు అన్నారు. చైర్మన్ రూమును తన సొంత డబ్బులతో అందంగా తీర్చిదిద్ది దేవాలయానికి ఇవ్వాలి అని చైర్మన్ అనుకుంటే దాని మీద కూడా విమర్శలు చేయడం సరికాదన్నారు. వాడపల్లి దేవాలయం అభివృద్ధి చెందటం మీకు ఇష్టం లేదా?అని ప్రశ్నించారు. గతంలో ఇక్కడ ఒక్క టాయిలెట్ నిర్మాణం కూడా చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 140 టాయిలెట్స్ కట్టామని చెప్పారు. మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడకుండా టాయిలెట్స్ కట్టామని క్యూలైన్స్ లో కూడా పోర్టబుల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. క్యూలైన్ లన్నీ టైం అవర్స్ పెట్టి ఇబ్బంది లేకుండా చేశామన్నారు. ప్రసాదాలను నాణ్యత పెంచామన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. వ్యాఖ్యలు భక్తుల రద్దీ నియంత్రణలో ఉండేలా ద్వారాలు వెడల్పు చేసి అయిదారు గంటలు పట్టే దర్శనాన్ని భక్తులకు ఇబ్బంది లేకుండా చేసామన్నారు. భక్తుల యొక్క సౌకర్యం, యోగక్షేమాలు ముఖ్యమని ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు. పచ్చకామెర్లు వాడికి అంతా పచ్చగా కనపడినట్లుగా అవినీతితో నిండిపోయిన మీకు అందరు అవినీతిపరులుగా కనపడుతున్నారా? అని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పూర్తిగా అవినీతిలో నిండిపోయినట్లుగా రాష్ట్రం అంతా తెలుసన్నారు. మీరు దోపిడీదారుడు అయితే అందరూ దోపిడీదారులు అవుతారా? అని ప్రశ్నించారు. హుండీ లెక్కింపు కు వచ్చిన వ్యక్తి 52,000 దొంగతనం చేశారని తెలియగానే అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయించామన్నారు. అతడు 17 రోజులు జైల్లో గడిపాడని తెలిపారు. డూప్లికేట్ టికెట్లు తీసి మోసానికి పాల్పడిన ఉద్యోగిపై వెంటనే చర్య తీసుకున్నామన్నారు. వారి రూరల్ పై ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో ఎవ్వరి మీదనైనా ఒక్క ఎఫ్ఐఆర్ అయినా ఫైల్ చేశారా? అని ప్రశ్నించారు. మీ హయాంలో జరిగిన ఎన్నో తప్పులు జరిగాయని, నలుగురు ఉద్యోగులు తప్పు చేస్తూ దొరికితే, నాలుగు నెలలు మానిపించి తిరిగి ఉద్యోగం లోకి తీసుకున్నారన్నారు. బొబ్బర్లంకకు చెందిన వ్యక్తి స్కామ్ చేస్తే అతనిపై కనీసం కేసు కూడా నమోదు చేయలేదని ఎఫ్ఐఆర్ ఫైల్ చేయలేదని విమర్శించారు. ప్రతి వ్యవస్థలను లోపాలు జరుగుతాయని, అయితే చక్కదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తిరుమల తిరుపతి వంటి ప్రధానమైన ఆలయంలో సైతం ఏవో లోటుపాట్లు జరుగుతూ ఉంటాయని, అయితే వాటిని సరిదిద్దుతున్నారా లేదా అనేది చూడాలన్నారు. ఎన్డీఏ కూటమినేతల దోపిడీ చేస్తున్నారని, పునరావాస కేంద్రంగా మార్చారని మాట్లాడడం సరికాదన్నారు. గత వైసిపి హయాంలో చైర్మన్ కుర్చీలో ఎవరు కూర్చుని ఇక్కడ అథారిటీ చేసేవారు అందరికీ తెలుసన్నారు. దేవస్థానంలో ఎవరైనా ఉద్యోగి తప్పు చేస్తే తప్పకుండా యాక్షన్ తీసుకుని సరిదిద్దుతామని, గత మీ ప్రభుత్వ హయాంలో కప్పి పుచ్చినట్లుగా చెయ్యమన్నారు. జరిగిన పొరపాట్లను భూతద్దంలో చూపటం విమర్శించడం సరికాదన్నారు. దేవాలయం అభివృద్ధి చెందడాన్ని ఓర్చుకోలేకపోతున్నారా? లేక తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దేవాలయాన్ని బాధ్యతగా తీసుకొని అభివృద్ధి చేయడం నచ్చటం లేదా? లేక ఉనికి కోసం ఆరోపణలు చేస్తున్నారా? అనేది ఆలోచించుకోవాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాడపల్లిలో ఆదాయం కోసం చూడడం లేదని భక్తులకు సౌకర్యాలు కల్పన పైనే ఎక్కువ దృష్టి సారించామన్నారు. వృద్ధులకు, చంటి పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేకమైన ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులకు జీతాలను 15 వేల రూపాయలు చేసామని, ఈపీఎఫ్ పీఎఫ్ అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల సౌకర్యం కోసం ఫ్యాన్లు 55 కూలర్స్ ఏర్పాటు చేశామన్నారు. నాలుగు బ్యాటరీ వాహనాలను దాతలు అందించారని తెలిపారు. ఎక్కడ ఏ అవసరం ఉంటే ఆ అవసరం తీర్చేలా పనిచేస్తున్నామన్నారు. రూ.20లక్షలతో జల ప్రసాదం ఏర్పాటు చేశామన్నారు. ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రోడ్లను వెడల్పు చేయడానికి ప్రభుత్వం నుంచి జీవో తీసుకువచ్చామన్నారు. డబుల్ లైన్ రోడ్డు సెంట్రల్ లో లైటింగ్ వచ్చేలాగా చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. గోశాలను అందంగా తయారు చేయించి అక్కడ డార్మెటరీ కట్టాలని ప్లానింగ్ చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. నా (బండారు సత్యానందం) మీద కోపం ఉంటే వ్యక్తిగతంగా తనపైనే చూపాలని, తనను నేరుగా ఎదుర్కోవాలని, అంతేకానీ వాడపల్లి దేవాలయం అభివృద్ధిని మాత్రం అడ్డుకోకూడదన్నారు. రాజకీయాల్లోకి దేవాలయ అభివృద్ధిని లాగవద్దన్నారు. ఏమైనా తప్పులు జరిగితే చైర్మన్, డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. వాళ్లు తప్పులు సరిదిద్దకపోతే అప్పుడు మాట్లాడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి బుద్ధి జ్ఞానం ఇవ్వాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వాడపల్లి లో ఎక్కడైనా తప్పు జరిగినట్లు అనిపిస్తే నేరుగా రావాలని ఆఫీసులో కూర్చుని దానిపై ప్రశ్నిస్తే వారు తప్పకుండా సమాధానమిస్తారని తెలిపారు. అంతేకానీ వాడపల్లి దేవాలయాన్ని అప్రతిష్ట పాలు చేసేలాగా ప్రవర్తించవద్దన్నారు. ఆత్రేయపురం ఉత్సవానికి జాతీయస్థాయిలో పేరు వస్తే ఆ ఉత్సవం మీద కూడా విమర్శ చేశారన్నారు. ప్రభుత్వం నుంచి ఏ విధమైన నిధులు రాకుండానే, టూరిజం నుంచి నిధులు విడుదల కాకుండానే దోపిడీ ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా లేదా అని ప్రశ్నించారు. స్పాన్సర్ లిస్టును నేరుగా టీవీ స్క్రీన్ మీద, ఆహ్వాన పత్రిక మీద ప్రకటించామన్నారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అనే కమిటీ ఏర్పాటయిందని, దానికి ఇన్కమ్ టాక్స్ వెసులుబాటు కూడా అప్లై చేశారని, బ్యాంకు ఎకౌంటు కూడా ఉందని,బ్యాంక్ ఎకౌంట్ ద్వారానే లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. ఆత్రేయపురం ఉత్సవం కు రిజిస్టర్ కమిటీ ఉందని అంతా క్లీన్ గా ఉందన్నారు. ఇది ఒక సంవత్సరంతో ముగించేసేది కాదన్నారు. మొన్న జరిగిన ఉత్సవం, సక్సెస్ కు ఇక్కడ ఒక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందించారని, ఇవన్నీ చూసి ఓర్చుకోలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా పేరిట ఆలమూరు షిరిడి సాయి ఆలయం వద్ద కూడా చందాలు వసూలు చేసిన ఘనత గత ప్రభుత్వంలో ఉందని, పంచాయతీల్లో బ్లీచింగ్ పేరు చెప్పి బిల్లులు తీసుకున్న ఘనత ఉందని, కరోనా పేరు చెప్పి ఎంత దోచేశారు ఆ భగవంతునికే తెలుసని అన్నారు.

### రావులపాలెం ఎన్ హెచ్ 216 ఏ జంక్షన్ వద్ద

## లూప్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో కళా వెంకట్రావు సెంటర్ వద్ద జాతీయ రహదారి 216ఏకు అటు అమలాపురం ఇటు బొబ్బర్లంక రహదారులను అనుసంధానం చేసే లూప్ రోడ్డు నిర్మాణం నిమిత్తం మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. రూ.25 లక్షలతో అభివృద్ధి చేయనున్న ఈ లూప్ రోడ్ నిర్మాణం వల్ల కళా వెంకట్రావు సెంటర్ వద్ద వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలిగిపోతాయని ఆయన అన్నారు. సెంటర్ వద్ద రహదారుల పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ట్రాఫిక్ జాములు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోనసీమ రన్ - రన్ రన్ గ్రీన్, బ్రీత్ క్లీన్" ప్రోగ్రామ్

## బ్రోచర్ ఆవిష్కరించిన బండారు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో గత 646 రోజులు గా నిత్యం ఉచిత అన్నదానం చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిన పారిశ్రామిక వేత్త చిన్నం తేజా రెడ్డి ఆరోగ్యమే మహా భాగ్యం అనే సూక్తి ను ఆదర్శంగా తీసుకుని యువతకు "కోనసీమ రన్ - రన్ రన్ గ్రీన్, బ్రీత్ క్లీన్" ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 2026 ఫిబ్రవరి 8న జరగనున్న "కోనసీమ రన్ - రన్ రన్ గ్రీన్, బ్రీత్ క్లీన్" కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛమైన గాలిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త చిన్నం తేజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కోనసీమ రన్?లో 3కే, 5కే, 10కే రన్, వాక్‌లు శ్రీపాతం శెట్టి రామిరెడ్డి పార్క్ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త పేట నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యానంద రావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీను,రాష్ట్ర రైతు మిత్ర ఆకుల రామకృష్ణ,చిలువూరి సతీష్ రాజు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### 'విశ్వం వాయిస్' నూతన సంవత్సర క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో విశ్వం వాయిస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం వైసీపీ అధ్యక్షులు జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి మరియు వైఎస్సాఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్, చల్ల ప్రభాకర్ మన్యం వీరబాబు మెరుగుమువ్వల మాధవరావు సరెళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. విశ్వం వాయిస్ దిన పత్రికకు శుభాకాంక్షలు తెలియజేసారు.

### తాడి నాగ మోహనరెడ్డి ఆర్థిక సహకారంతో

## వాడపల్లి వెంకన్న ముఖద్వారం ఏర్పాటు

**కోనసీమ తిరుమల వాడపల్లిలో అభివృద్ధి పనులు జోరు - నూతన ముఖద్వారానికి శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే బండారు**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రావులపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అక్షర థియేటర్ యజమాని తాడి నాగ మోహణరెడ్డి సహకారంతో సుమారు రూ.50 లక్షలకు పైగా వ్యయంతో నిర్మించనున్న నూతన ముఖద్వారానికి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు,ఆలయ కమిటీ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు)శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న నూతన డార్మెటరీ గదుల స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే వకుళామాత అన్నదాన భవనం, కోనేరు, రథశాల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఏటి గట్టు రోడ్డు అభివృద్ధి పనులు, త్వరలో చేపట్టనున్న నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ ముఖద్వారం ఏర్పాటు ముందుకు వచ్చిన దాత తాడి నాగ మోహన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కాసా చాముండేశ్వరి విజయ సాగర్, పెండెం కుమారి, సలాది నాగేశ్వరావు, సరేళ్ల సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, శిష్టా సూర్య కుటుంబరావు, మసకపల్లి త్రిమూర్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బండారును

## అభినందించిన పాలూరి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నిత్య శ్రామికుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాశ్వత పరిష్కారాలేలక్ష్యంగా, ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న బండారును అభినందించిన పాలూరి రాష్ట్రంలోనే నెంబరు 1గా సంక్రాంతి సంబరాలు అనతి కాలంలో 150 కోట్ల పైగా కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు అభినందనలు తెలిపిన పాలూరి సత్యానందం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరవేగంగా వాడపల్లి దేవాలయ అభివృద్ధి పనులు పలు దేవాలయాల నిధులకు కృషి చేశారన్నారు 770 మందికి 5 కోట్ల 50 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ ఘనత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తోంది. పరిపాలన ప్రజా రంజకంగా జరుగుతోందని అన్నారు.కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరిగెడుతుంది పేదలకు సంక్షేమం సహాయపడుతోంది. కూటమి ప్రభుత్వంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అభివృద్ధిపై దృష్టి సారించారు.ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలో నియోజకవర్గంలో 150 కోట్ల పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయశీటే ఆయన ఏ విధంగా కృషి చేస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం పరిపాలనపై అవగాహన కలిగిన సత్యానందరావు అభివృద్ధిని సునాయసంగా చేసుకు వెళుతున్నారు అనుకునే కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రదాత కాగలిగారన్నారు. వాడపల్లి దేవాలయానికి వెళ్లే ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి పవన్ కళ్యాణ్ ను కలిసి ఏడు కోట్ల రూపాయలు నిధులు సమకూర్చారు. నూతనంగా నిర్మిస్తున్న ఏటిగట్టు రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిరుపేదల వైద్య ఖర్చుల ఆర్థిక ఉపశమనం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 770 మందికి ఐదు కోట్ల50 లక్షలు రూపాయలు ఇప్పించగలిగారు.పేద ప్రజల వైద్య దేవాలయం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి పై లోటుపాట్లను సమీక్షించి తక్షణ వైద్య సదుపాయాలను కల్పించారు. ఆసుపత్రిలో డాక్టర్లు లేక ఖాళీగా ఉన్నటువంటి పోస్టులలో డాక్టర్ లను నియమించి వైద్య సహాయం మెరుగుపరిచారు. ఆర్డీవో. డీఎస్పీ తదితర ప్రభుత్వ కార్యాలయాల శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. లొల్ల లాకులు ఆధునికరణకు టూరిజంగా అభివృద్ధి చేసేందుకు అసెంబ్లీలో ఎమ్మెల్యే ఘలమెత్తారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించారు. త్వరలో అది కార్యరూపం దాల్చనున్నాయి. శాశ్వత పరిష్కారాలే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారు.నిత్య శ్రామికుడిగా అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు పనితీరుపై నియోజవర్గ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని పాలూరి సత్యానందం తెలియజేశారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించడంలో

## 'విశ్వం వాయిస్' పత్రిక కృషి అభినందనీయం : ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిలా నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్న విశ్వం వాయిస్ దినపత్రిక కృషి అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం చిన్నం తేజా రెడ్డి ఉచిత భోజనం కార్యాలయం వద్ద విశ్వం వాయిస్ దినపత్రిక నూతన క్యాలెండర్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ విశ్వం వాయిస్ న్యూస్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కరించేందుకు చేస్తూన్న కృషి అభినందనీయం అన్నారు ఈ సందర్భంగా విశ్వం వాయిస్ న్యూస్ యాజమాన్యానికి రిపోర్టర్లకు పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం తేజా రెడ్డి, డాక్టర్ చిన్నం మణి హంస, చిలువూరి సతీష్ రాజు, యర్రంశెట్టి బుజ్జి, తోట స్వామి, చిన్నం శ్రీనివాసరెడ్డి, మద్దింశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** స్త్రీల ఆత్మ గౌరవానికి వాసవీ అమ్మ వారు ప్రతీకగా నిలిచారని, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరి మీద ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కొత్తపేటలో ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు అందజేశారు. ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

### కృత్రిమ గర్భధారణలో

# కేవలం పెయ్య దూడలే జననం

**90 % ఆడ దూడలే జననంతో పాల అధికోత్పత్తి - 85 % రాయితీతో పశువులకు బీమా సౌకర్యం**
**కేవలం 15 % వాటానే రైతులు చెల్లిస్తే చాలు - జిల్లా పశువైద్యులు సుధాకర్, కృష్ణమూర్తి సూచన**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తక్కువ ఖర్చుతో 90 శాతం కచ్చితత్వంతో అధిక పాల దిగుబడినిచ్చే సామర్థ్యం గల మేలు జాతి ఆడ దూడలను పుట్టించి పాడి రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకాన్ని పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా పశువైద్యశాఖ ప్రత్యేక అధికారి డాక్టర్ సుధాకర్ పిలుపును ఇచ్చారు. కృత్రిమ గర్భధారణ(ఏఐ)తో కేవలం ఆడ దూడలే పుట్టేలా జన్యు కణాలను పంపిణీ చేస్తున్నాం. దీని కోసం సెక్స్‌డ్ సెమెన్ అనే ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. దీని ద్వారా 90% కంటే ఎక్కువ ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంది. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పశువైద్య శాఖ ఈ నెల 19 నుండి 31 వరకు గ్రామ గ్రామాన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. దీనిలో



భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపం గ్రామంలో మండల పశువైద్యశాఖ అధికారులు కాకర్ల ప్రసాద్, లావణ్య ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాన్ని, పెయ్య దూడల ఉత్పత్తి పథకం అవగాహన సభను మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కాకినాడ జిల్లా పశువైద్యశాఖ ప్రత్యేక అధికారి డాక్టర్ సుధాకర్, సంయుక్త సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సుధాకర్ మాట్లాడారు. నానాటికీ అధికం అవుతున్న పాల కొరతను తీర్చే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడ దూడల సంతతి పెంపుదలపై ప్రత్యేక దృష్టిని సారించింది. సాగులో యాంత్రీకరణ పెరగడంతో దున్నలు, ఎద్దుల వినియోగం తగ్గిపోయింది. ఫలితంగా వాటి సంతతి కూడా క్రమంగా తగ్గుతోంది. దీంతో పశుగణాభివృద్ధి సంస్థ(డీఎల్డీఏ) గేదెలు, ఆవుల్లో ఏటా కృత్రిమ గర్భధారణ కార్యక్రమాలను చేపడుతోంది. రేపటి రోజుల్లో పాల ఉత్పత్తిలో ఆడ దూడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కాబట్టి పశువుల్లో కృత్రిమ గర్భధారణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పాడి పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులకు ఈ ఉచిత పశు వైద్య శిబిరాల్లో వైద్యులతో చికిత్సలు చేయించుకోవాలి. సకాలంలో పశువులు ఎదకు వచ్చి సంతానోత్పత్తిని పెంచుకునేలా చూడాలని డాక్టర్ సుధాకర్ సూచించారు. సంయుక్త సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడారు. 85% రాయితీతో పశువులకు బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు అందరూ కేవలం 15 శాతం వాటాను చెల్లించి పశువులకు బీమా చేయించు కోవాలి. ఒక్కొక్క రైతు పది పశువుల వరకు బీమాకు అర్హత ఉంది. పాడి రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త సంచాలకులు డాక్టర్ కృష్ణమూర్తి సూచించారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు అవసరమైన మందులను కాకినాడ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ కాంతారావు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా పశువైద్య శాఖ ఉప సంచాలకులు డాక్టర్ అంబేద్కర్, శంఖవరం సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

### పవిత్ర సోమవారం

# అక్కడ నాగరాజు దర్శనం..

**చూసిన వారికి అద్భుతాలు తథ్యం అంటున్న భక్తులు..!**




నెల్లూరు చెర్లోపల్లి విశ్వనాథ స్వామి ఆలయంలో సోమవారం, కార్తీక మాసంలో నాగుపాము భక్తులకు దర్శనమివ్వడం దైవ మహిమగా భావిస్తున్నారు. శివునికి ప్రీతిపాత్రమైన రోజున నాగేంద్రుడు కనిపించడంతో భక్తులు భక్తిపారవశ్యంతో పూజలు, శివ నామ స్మరణలు చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్‌గా మారాయి. ఇది శుభసూచకమని అక్కడి ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ఆలయాల్లో నాగుపాము దర్శనమిస్తే భక్తులు దైవ మహిమగా భావిస్తుంటారు.. అందులోనూ శివుడికి ముఖ్యమైన సోమవారం నాడు ఆ ఆలయంలో ఉంటున్న నాగేంద్రుడు దర్శనం ఇస్తే మంచి జరుగుతుందని అక్కడి ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. ఇటీవల కార్తీక మాసంలో కూడా పలు సందర్భాల్లో ఆలయంలో నాగరాజు కనబడడం తో ఆ అద్భుతాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. శివాలయంలో నాగుపాము దర్శనమిస్తే భక్తులు కార్యకర్తగా మహిమ అని నమ్ముతూ ప్రదక్షిణలు చేస్తుంటారు. ఇంతకీ ఆ విశేష ఆలయం ఎక్కడ ఉందో పూర్తి వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం చెర్లోపల్లి విశ్వనాథ స్వామి ఆలయంలో అద్భుతం జరిగింది. శివుడికి ఎంతో ప్రీయమైన సోమవారం రోజున ఆలయంలో నాగుపాము భక్తులకు దర్శనమిచ్చింది.. ఆలయానికి వచ్చిన భక్తులు నాగుపామును చూసి పూజలు చేసిన కాసేపటికి తిరిగి పుట్టలోకి వెళ్లిపోయిందని, ఆలయానికి వచ్చిన భక్తులు, ఆలయ అర్చకులు చెబుతున్నారు.. సోమవారం సందర్భంగా విశేష పంచామృత రుద్రాభిషేకం నిర్వహించారు కొందరు భక్తులు. భక్తులు స్వామివారి దర్శనానికై వచ్చిన సమయంలోనే నాగేంద్రుడు విశ్వనాథ స్వామి వారిపై దర్శనమివ్వడంతో వందలాదిగా వచ్చిన భక్తులు పరవశించి పోయారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆలయ ప్రాంగణం అంతా శివనామ స్మరణలతో మార్మోగిపోయింది. ఆలయ అర్చకులు శ్రీనివాసులు అక్కడ ఉన్న భక్తులు ఇదంతా వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి కాస్త వైరల్‌గా మారాయి.

### రికార్డింగ్ డాన్సర్లతో

# స్థానిక నేత అనుచిత ప్రవర్తన..

**ఏపీ మహిళా కమిషన్ సీరియస్..!**

సంక్రాంతి పండగ అంటే గోదావరి జిల్లాల్లో కోడిపందాలు, రికార్డింగ్ డాన్సులు జరగడం ఆనవాయితీగా మారిన విషయం తెలిసిందే..! అయితే ఈ కార్యక్రమాల్లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు అప్పుడప్పుడూ వివాదాలకు దారి తీస్తుంటాయి. తాజాగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో జరిగిన ఒక రికార్డ్ డాన్స్ కార్యక్రమం తీవ్ర చర్చకు దారి తీసింది. సంక్రాంతి పండగ అంటే గోదావరి జిల్లాల్లో కోడిపందాలు, రికార్డింగ్ డాన్సులు జరగడం ఆనవాయితీగా మారిన విషయం తెలిసిందే..! అయితే ఈ కార్యక్రమాల్లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు అప్పుడప్పుడూ వివాదాలకు దారి తీస్తుంటాయి. తాజాగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో జరిగిన ఒక రికార్డ్ డాన్స్ కార్యక్రమం తీవ్ర చర్చకు దారి తీసింది. మహిళా డ్యాన్సర్లతో స్థానిక నేత ప్రవర్తించిన తీరు, ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరాలకు కారణమయ్యాయి. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించడంతో విషయం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**అసలు ఏం జరిగింది..**

రాజోలు నియోజకవర్గం గోగన్న మఠం గ్రామంలో ఇటీవల అనధికారికంగా ఏర్పాటు చేసిన రికార్డ్ డాన్స్ కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మహిళా డ్యాన్సర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, అసభ్యకరమైన నృత్యాలు చేయాలంటూ ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం మహిళా కమిషన్ దృష్టికి వెళ్లింది. మహిళల గౌరవాన్ని బహిరంగంగా అవమానించేలా జరిగిన ఈ వ్యవహారాన్ని కమిషన్ తీవ్రంగా ఖండించింది.

**సుమోటోగా మహిళా కమిషన్ జోక్యం**



ఈ ఘటనను మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, వారి వీడియోలను రికార్డ్ చేయడం, నృత్యానికి బలవంతం చేయడం మహిళల గౌరవం, స్వేచ్ఛ, భద్రతపై ప్రత్యక్ష దాడిగా కమిషన్ అభిప్రాయపడింది. ఇలాంటి ప్రవర్తన సమాజంలో మహిళల పట్ల ఉన్న దురభిప్రాయాలను బయటపెడుతోందని పేర్కొంది. ఈ వ్యవహారానికి సంబంధించి నిందితుడైన స్థానిక నాయకుడికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. కమిషన్ ముందు హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. పూర్తి వివరాలు, సాక్ష్యాలు సమర్పించాలని పోలీసులను కూడా కమిషన్ కోరింది.

**పోలీసుల చర్యలు**

ఈ ఘటనపై ఇప్పటికే నిందితుడిపై ఎఫ్?ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ స్పష్టం చేసింది. మహిళల గౌరవానికి భంగం కలిగించే ప్రయత్నాలు ఎక్కడ జరిగినా సహించబోమని, మహిళల భద్రత, గౌరవ పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని కమిషన్ మరోసారి స్పష్టం చేసింది.

# ఇద్దరికీ పెళ్లైంది.. అయినా గుట్టుగా ఆ యవ్వారం..

**చివరకు ఆయన అక్కడ.. ఆమె ఇక్కడ..**





అక్రమ సంబంధాలు ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. అన్నీ తెలిసిన వారే హద్దు మీరుతూ.. వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం.. ఆ తర్వాత.. అఘాయిత్యాలకు పాల్పడటం లాంటి ఘటనలు తరచూ తెరపైకి వస్తున్నాయి.. తాజాగా ఓ వివాహేతర బంధం విషాదంగా మారిన ఘటన.. ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా ఉండిలో కలకలం రేపింది. ఉండి రైల్వే స్టేషన్ దగ్గరలో కొబ్బరి తోటలో పురుగులు ముందు తాగి సుబ్బారావు ఆత్మహత్య చేసుకున్నాడు. మరోవైపు విజయలక్ష్మి అనే మహిళ కనిపించడం లేదని ఆమె కుమార్తె పాలకొడేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సుబ్బారావు ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసుల దర్యాప్తు చేపట్టారు. సుబ్బారావు మృతదేహం వద్ద మూడు ?సెల్ ఫోన్లు, అతని జేబులో ఇంటి తాళం చెవిని పోలీసులు గుర్తించారు. సెల్ ఫోన్లు ఫ్లైట్ మోడ్ లో ఉండటంతో వాటిని ఆన్ చేసారు. ఆ ఫోన్ లలో ఒకటి రింగ్ కావడంతో లిఫ్ట్ చేసి పోలీసులు మాట్లాడారు. విజయలక్ష్మి కూతురు ఆ ఫోన్ కు కాల్ చేసి ఇది తన తల్లి ఫోన్ అని, నిన్నటి నుండి తన తల్లి కనిపించడం లేదని, పాలకొడేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసానని చెప్పింది. విజయలక్ష్మి ఫోన్ మృతుడు సుబ్బారావు దగ్గర ఉండటం, సుబ్బారావు చనిపోయి ఉండటంతో పోలీసు సుబ్బారావు ఇంటికి వెళ్ళి చూసారు. ఆ ఇంటిలో ఉరి వేసుకుని అప్పటికే విజయలక్ష్మి బలవన్మరణానికి పాల్పడింది.. ఇలా ఇద్దరూ గంటల వ్యవధిలోనే చనిపోవడం కలకలం రేపింది. పాలకొడేరు మండలం మోగల్లు గ్రామం గుత్తులవారి పాలెంకు చెందిన దొంగ సుబ్బారావు, కడలి విజయలక్ష్మి సహజీవనం చేస్తున్నారు. వీళ్ళు అత్తిలిలో ఇల్లు తీసుకుని రహస్యంగా ఉండేవారు. ఈ విషయం తెలుసుకున్న సుబ్బారావు భార్య, బంధువులు గత సంవత్సరం జులై నెలలో విజయలక్ష్మిని గుత్తుల వారి పాలెం తీసుకుని వచ్చి స్థంభానికి కట్టేసి విచక్షణా రహితంగా కొట్టారు. అప్పటి నుండి సుబ్బారావు ఇంటికి వెళ్ళలేదు. ఉండిలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. అయితే విజయలక్ష్మి, సుబ్బారావు తమ బంధాన్ని మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారు. ఎం జరిగిందో ఏమో.. తెలియదు కానీ విజయలక్ష్మి ఇంటో ఉరి వేసుకుని అనుమానాస్పద మృతి చెందింది. మృతదేహం ఇంటిలో ఉండగానే ఇంటికి తాళం వేసి సుబ్బారావు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై పోలీసులు భిన్న కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సుబ్బారావు ముందుగా విజయలక్ష్మిని హత్య చేసి, బయపడి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు భావిస్తున్నారు. మరో వైపు విజయలక్ష్మి చనిపోవటంతో భయంతో చనిపోయాడా అనేది మిస్టరీగా మారింది. ఈ క్రమంలో అన్నికోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### గంజాయి విక్రయాలు చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

వేంపల్లి పట్టణంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపినా లేదా గంజాయి వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని వేంపల్లి సీఐ నరసింహులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలో సీఐ నరసింహులు స్టేషన్ సిబ్బంది గంజాయి విక్రయాలు జరుపుతున్న, గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వేంపల్లి పట్టణంలో నడిపిస్తూ ఊరేగించారు. మరోసారి గంజాయి విక్రయాలకు పాల్పడినా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. రాయచోటి నుండి వేంపల్లి పట్టణానికి గంజాయి తీసుకుని వచ్చి విక్రయిస్తున్న బాబా ఫక్రుద్దీన్ షేక్ ఆదిల్, ఖానాల గణేష్ రెడ్డి అని ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 1.05 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరోసారి గంజాయి విక్రియాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వారిని వేంపల్లి పట్టణంలో నడిపిస్తూ ఊరేగించారు. ఎవరైనా సరే చట్టానికి లోబడి నడుచుకోవాలని చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఘాటుగా స్పందించారు.గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాల విక్రయ లేదా వినియోగ సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని పోలీసులు సూచించారు.

# ఆర్టీసీకి అసలైన పండగ తెచ్చిన సంక్రాంతి..

సంక్రాంతితో ఏపీఎసచవతీతీచర్టీసీ రికార్డుల పండుగ చేసుకుంది. పండగ వెళ్లిపోతూ ఆర్టీసీ ఖజానాకు కాసుల వర్షాన్ని మిగిల్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా, సంస్థ చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో జనవరి 19న ఒక్కరోజే భారీ దాయాన్ని ఆర్జించి సరికొత్త మైలురాయిని అధిగమించింది. ఆదాయంలోనే కాదు ఏకంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి సేవలోనూ సాటిలేదని నిరూపించుకుంది.

సంక్రాంతి సీజన్ ఏపీఎస్ ఆర్టీసీకి నిజమైన పండుగను తెచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణికుల రాకపోకలు గరిష్ఠ స్థాయికి చేరిన వేళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో ఒక్కరోజులోనే అత్యధిక ఆదాయం నమోదు చేసింది. ప్రయాణికుల అవసరాలను ముందుగానే అంచనా వేసి చేపట్టిన ప్రత్యేక చర్యలు ఈ ఫలితానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఇటీవల కాలంలో ప్రైవేట్ బస్సుల్లో ప్రమాదాలు చోటు చేసుకోవడం, అదే సమయంలో ఛార్జీలను కూడా ప్రైవేట్ బస్సులు ఇష్టారాజ్యంగా పెంచేయడంతో చాలామంది ఈసారి ఆర్టీసీని ఆశ్రయించారు. సంక్రాంతి సందర్భంగాను పెంచని చార్జీలు ఒక వైపు, మరొక వైపు సురక్షితంగా గమ్యానికి చేరడానికి ఆర్టీసీనే సరైన మార్గమని రాష్ట్ర ప్రజలు భావించినట్టుగా అర్థం చేసుకోవచ్చు. దీంతో జనవరి 19న నమోదైన గణాంకాలు ఆర్టీసీ పనితీరుకు తాజా కొలమానంగా నిలుస్తున్నాయి.

**కలెక్షన్లలో అదిరే రికార్డు.. ఒక్కరోజే ఎన్ని కోట్లంటే..?**




**ఒక్కరోజులో రికార్డు ఆదాయం**

ఏపీఎస్ ఆర్టీసీ జనవరి 19న ఒక్కరోజులోనే రూ.27.68 కోట్ల ఆదాయం ఆర్జించింది. ఇది సంస్థ చరిత్రలోనే సరికొత్త రికార్డు. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు ఈ స్థాయి ఆదాయం రావడం రికార్డుగా మారింది. సంక్రాంతి సెలవుల అనంతరం తిరుగు ప్రయాణాలు ఎక్కువగా ఉండటంతో బస్సుల ఆక్యుపెన్సీ భారీగా పెరిగింది. దూరప్రాంతాల నుంచి నగరాలు, పట్టణాల వైపు ప్రయాణాలు అధికంగా నమోదయ్యాయి.

**ప్రయాణికుల రవాణాలోనూ రికార్డు స్థాయి**

ఆదాయంతో పాటు ప్రయాణికుల సంఖ్యలోనూ ఆర్టీసీ రికార్డు సాధించింది. ఒక్కరోజులోనే 50.6 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి బస్సులు నిరంతరంగా నడవడం, అదనపు సర్వీసులు అందుబాటులో ఉంచడం వల్ల ప్రయాణికులకు పెద్దగా ఇబ్బందులు తలెత్తలేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చే వారికి ఈ ఏర్పాట్లు ఎంతో ఉపశమనం కలిగించాయి.

**ప్రత్యేక బస్సులతో సంక్రాంతి తిరుగు ప్రయాణం**

సంక్రాంతి పండుగ తర్వాత తిరుగు ప్రయాణాల్లో రద్దీ ఉంటుందని ముందే అంచనా వేసిన ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ప్రధాన మార్గాలతో పాటు డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు సర్వీసులు నడిపింది. టిక్కెట్ కౌంటర్లు, ఆన్?లైన్ బుకింగ్ వ్యవస్థను సమన్వయంతో నిర్వహించడం వల్ల ప్రయాణికులు సులభంగా టిక్కెట్లు పొందగలిగారు.

**సిబ్బందికి ఎండీ అభినందనలు**

ఈ విజయానికి కారణమైన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్వైజర్లు, అధికారులు అందరినీ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి ఉద్యోగి కృషి వల్లే ఈ రికార్డు సాధ్యమైందని ఆయన తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆర్టీసీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.



### చెడు మార్గాలు వదిలి..

# సమాజం మెచ్చుకునే పనులు చేయాలి

**బంగారు భవిష్యత్తు కోసం మంచి లక్ష్యాలను పెట్టుకోవాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**చైతన్య జూనియర్ కళాశాలలో సే నో టూ డ్రగ్స్ అంశంపై సదస్సు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు మంచి లక్ష్యాలను పెట్టుకోవాలని రాజమహేంద్రరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచిం చారు. స్థానిక వి.ఎల్ పురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో సే నో టూ డ్రగ్స్ అనే అంశంపై విద్యా ర్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతంగా జీవించాలని, చదువుకోవాలని... డ్రగ్స్ తీసుకోవం, ర్యాగింగ్, రాష్ డ్రైవింగ్ వంటి తప్పులు చేయకూడదని సూచించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఒక ఘటన గురించి వివరించి... అటువంటి కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రభుత్వం డ్రగ్స్ పై చేపట్టిన కఠిన చర్యలు, యువతకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు, రాష్ట్రానికి తీసుకువస్తున్న పెట్టుబడులు గురించి వివరించారు. మంచి భవిష్యత్తు కోసం చదువుకోవాలని ఉత్తేజభరితంగా మాట్లాడారు. చదువుకోవడం మీ భవిష్యత్తు చేతుల్లో ఉంది... తల్లిదండ్రులు మంచి అవకాశాలు ఇచ్చారు... మీరు వాటిని వృథా చేయకండి అంటూ విద్యార్థులకు సూచించారు. గత వైకాపా పాలనలో ఐదేళ్లు గంజాయి విచ్చల విడిగా దొరికేదని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దానిపై ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి తోటలను నాశనం చేసి.. రైతులకు ఆదాయం చేకూరే విధంగా మంచి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దావోస్?లో చలి ఎక్కువగా ఉంటుందని గత పాలకులు ఇండస్ట్రియల్ సమ్మిట్‌కు వెళ్లలేదని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పెట్టుబడులు రాబట్టేందుకు దావోస్ వెళ్లడంతో పాటు నిత్యం రాష్ట్రానికి ఏదో విధంగా పెట్టుబడులు తీసుకువస్తున్నారని వివరించారు. వీటి కారణంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న విద్యార్థులందరికీ త్వరలోనే ఓటు హక్కు రానుందని, 18 ఏళ్లు వోటర్లు కాబట్టి... బాధ్యతగా ఉండాలని సూచించారు. మంచి దారిలో వెళితే సక్సెస్ వస్తుందన్నారు. ప్రకాశంనగర్ పోలీస్ స్టేషన్ సీఐ బాజీలాల్, ఈగల్ టీమ్ ఎసై నరేష్ కుమార్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, అలా నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ వాహనం ఇచ్చిన వారిపై కేసు పెట్టడం జరుగుతుందన్నారు. గత రెండేళ్లలో జిల్లాలో 500కి పైగా ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగాయని, వాటిలో 40 శాతం మైనర్ల వల్లే జరిగాయన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, వేగవంతమైన డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ఇటువంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దేశ భవిష్యత్తుకు పనికి వచ్చే యువత ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సిగరెట్లు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు చాలా దూరంగా ఉండాలన్నారు. అలాగే సెల్ ఫోన్‌ను కూడా కెరీర్ బాగు కోసం మాత్రమే వినియోగించుకోవాలన్నారు. చెడు మార్గాలు వదిలి మంచి అలవాట్లు, సమాజం మెచ్చుకునే పనులు చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సే నో టూ డ్రగ్స్ ప్ల కార్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### జాతీయ అధ్యక్షుడుగా నితిన్ నబీన్ నియామకం..

# జిల్లా బీజేపీ హర్షాతిరేకం

**బిజెపి మరింత అభివృద్ధి కోసం కష్టించి కృషి చేస్తారని ఆశాభావం**

**ఆయన నాయకత్వంలో మేమందరం మరింత సంతోషంగా పనిచేస్తాం.. : జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళవారం ఉదయం తూర్పుగోదా వరి జిల్లా బిజెపి పార్టీ ఆఫీస్ లో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ ముందుగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితు లైన నితిన్ నబీన్ కి తూర్పుగోదావరి జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎవరైతే శ్యామ ప్రసాద్ ముఖర్జీ జన సంగ్ పార్టీని స్థాపించి వారి తర్వాత అనేకమంది జాతీయ అధ్యక్షులుగా పనిచేశాడు, వారెవరు కూడా ఒకరికి ఒకరు ఎటువంటి కుటుంబ సంబంధం ఉన్నవాళ్లు కాదు, ఎవరు కూడా రక్తసంబంధీకులు కాదు, భారతీయ జనతా పార్టీలో తదుపరి వచ్చే వారసుడు ఎవరనేది అప్పుడు వరకు ఉన్నటువంటి వార్తలు కూడా తెలియనటువంటి పరిస్థితి పార్టీలో ఆ సిస్టం ఉంటది. ఎవరైతే పార్టీ కోసం కష్టపడి పని చేస్తారో ఎవరైతే ఈ దేశ ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారో ఎవరైతే ఈ దేశం అభివృద్ధి చెందాలి విశ్వ గురువుగా భారత్ వికసించాలని చెప్పి ఎవరైతే ఆలోచించేస్తారో అలాంటి వారికి భారతీయ జనతా పార్టీ పట్టం కడతాదని చెప్పి మరొకసారి ఈ ఒక్క నితిన్ నబీన్ యొక్క నియామకం నిదర్శనం ఈ సందర్భంగా ఉన్నటు వంటి ప్రతి కార్యకర్త భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి కోసం కష్టించి కృషి చేస్తారని చెప్పి సంకల్పంతో పని చేస్తారని చెప్పి సందర్భంగా నేను తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్లో అందులోనూ తూర్పుగోదా వరి జిల్లాలో 2029 ఎన్నికల సమయాన్ని కల్లా ప్రతి గ్రామంలో పార్టీని మరింతగా అభివృద్ధి చేసే ఒక శక్తివంతమైనటువంటి అత్యంత శక్తివంతమైనటువంటి పార్టీగా ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా తూర్పుగోదావరి జిల్లాలో కూడా ప్రతి గ్రామంలో తయారటట్లు బలోపేతం అయ్యేటట్లు ప్రతి కార్యకర్త కూడా కష్టపడి పని చేస్తారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బొమ్మలు దత్తు గారు మాట్లాడుతూ మరి ఏ పార్టీలో లేని విధంగా దేశవ్యాప్తంగా మూడోతరం నాలుగో తారీఖు రాబోయే పాతిక ముప్పై సంవత్సరాలు సరిపడే నాయకత్వాన్ని ఈ సందర్భంగా జాతీయ పార్టీ తయారు చేసుకోవడం జరిగింది ప్రధానంగా మన నూతనంగా ఎన్నికైనటువంటి సుమారు వందమంది నాయకులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి భారతీయ జనతా పార్టీ గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా నితిన్ అబి గారికి ఇంత కష్టపడి ఈ యొక్క తూర్పుగోదావరి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఇక్కడ నాయకులు చేస్తూ మరింత విస్తృత పర్యటన చేస్తూ ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ లోని అలాగే ఈ తూర్పుగోదావరి జిల్లాలో కూడా మిగిల్ రాష్ట్రాల్లో ఏ విధంగా అయితే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిందో అదే విధంగా ఇక్కడ కూడా అధికారంలో వచ్చే విధంగా మేమందరం కూడా ప్రయత్నం చేస్తాం, ఆయన నియామకం పట్ల మేము అందరం హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఆయన నాయకత్వంలో మేమందరం కూడా మరింత సంతోషంగా పనిచేస్తూ ముందుకు వెళ్తావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, రేలంగి శ్రీదేవి ఎనుముల రంగబాబు, పన్నాల లక్ష్మీసంతోషి, కాలేపు సాయి ,కురగంటి సతీష్, వీర వీరాంజనేయులు, మరుకుర్తి కుమార్ యాదవ్ ,తగరం సురేష్ బాబు, ఈశ్వర్ ,బండి సత్యప్రసాద్ , నిల్లా ప్రసాద్ , నాగదేవి, మీనాక్షి రెడ్డి ,కొల్లాపూర్ శీను, బివి రామారావు, నందివాడ సత్యనారాయణ , తనుబుద్ధి భాస్కర్, కృష్ణ మోహన్, వెంకట్, తంగేళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ఘంటసాలలో బుద్ధ విగ్రహన్ని

# గోదావరి పుష్కరాలకు ముందే పూర్తి చెయ్యాలి

**"సద్ధమ్మ ఉపాసత" క్యాలెండర్‌ను మంత్రి కందుల చేతులమీద ఆవిష్కరణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను రాజమహేంద్ర వరంలోని క్యాంప్ కార్యాలయంలో ఘంటసాల అమరావతి బుద్ధ విహార్ భంతే దమ్మ ధజ థెరో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఘంటసాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న 100 అడుగుల సింహాసన బుద్ధ భగవానుల విగ్రహం (బుద్ధ ప్రాజెక్టు)ను గోదావరి పుష్కరాలకు ముందే పూర్తి చేయాలని బంతేజీ విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి కందులు దుర్గేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టు పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా "సద్ధమ్మ ఉపాసత" క్యాలెండర్?ను ఆవిష్కరించాము. అలాగే బంతేజీ పం చశీల కండువా కప్పి బుద్ధుని ఆశీస్సులు అందజేశారు. ఘంటసాల బుద్ధ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం బౌద్ధ వారసత్వ కేంద్రంగా మరింత గుర్తింపు పొందుతుంది అలాగే ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందుతుందని నమ్ముతున్నాను. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు తది తరులు పాల్గొన్నారు.

### నితిన్ నచిన్ నియామకం పట్ల

# కోరుకొండలో సంబరాలు : అడపా

**- ప్రజా సమస్యల పరిష్కారానికి జనతా వారధి చేరువ**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నచీన్ సిన్హా నియామకం పట్ల భారతీయ జనతా పార్టీ కోరుకొండ మండల అధ్యక్షులు అడపా సుధీర్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. మంగళవారం కోరుకొండ బిజెపి కార్యాల యంలో సుధీర్ మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నచిన్ బీహార్లో ఐదు మార్లు శాసనసభ్యులుగా, మంత్రిగారి చేసిన అనుభవం ఉందన్నారు. బిజెపిలో చాయ్ వాలా ప్రధానమంత్రి అయ్యాడు అంటే, పార్టీ కష్టపడిన వారికి ఎంత ప్రాధాన్యతీస్తుందో అవగతం చేసుకోవచ్చన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని బివి రామ్ జీ పథకంగా మార్చి,100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచి, 14 రోజుల్లో తప్పనిసరిగా పని కల్పించే విధంగా చర్యలు చేపట్టడం మోదీ ఘనత అన్నారు. భాజపా దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అతి పెద్ద ప్రజాస్వామ్యం పార్టీగా అవతరించి త్వరలోనే దేశవ్యాప్తంగా కాషాయ జండా ఎగురుతుందన్నారు. భాజపా నాయకురాలు రజిని మాట్లాడుతూ జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను జిల్లా స్థాయిలోకి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. చేరువ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాలను ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం, మన ఊరు- మన జెండా కార్యక్రమం ద్వారా పార్టీ జెండాను ముఖ్య కుడళ్ళలో సగౌరవంగా ఎగరవేస్తామన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీకి సముచిత స్థానం కల్పించకపోతే, కూటమిలోని మిగిలిన పార్టీలకు సత్తా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు నీలపాల వెంకన్న, మద్దిపాటి రజిని, సామవేదం రమణి, తగరంపూడి గణపతి, శీర్ల రాధాకృష్ణ, అన్నం దేవి కన్నారావు, ఇళ్ళ శివప్రసాద్ పాల్గొన్నారు.

## వై.సీతానగరంలో ఎమ్మెల్యే వేగుళ్ళకు ఘన సత్కారం



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం వై.సీతానగరం గ్రామంలో మంగళవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పర్య టించారు. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసనందుకు ఆ గ్రామ జనసేన, బీజేపీ, టీడీపీ, వైసీపీ నాయకులు ఎమ్మెల్యే వేగుళ్ళను ఘనంగా సత్కరించారు. 20 రూపాయల నోట్లతో ప్రత్యేకంగా చేయించిన దండను వేసి, కిరీటం అలంకరించి, దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఎంపిపి ఉండమట్ల వాసు, గ్రామశాఖ అధ్యక్షులు అయినంపూడి నాగరాజు, మాజీ ఎంపీటీసీ పెనుమత్స వెంకటవర్మ రాజు (రమేష్ రాజు), జనసేన నాయకులు మేడిద భూషణం, మాజీ సర్పంచ్ లు ముదునూరి రంగరాజు, రవ్వా శామ్యూల్ రాజు, ఆచంట రమేష్, మోటూరి మణికంఠ, సొసైటీ మెంబర్ ఇందుకూరి శ్రీనివాసరాజు, నంబూరి రామరాజు, సామిరెడ్డి గోవిందరాజు, నరాల గోవిందు, కోటిపల్లి చక్రవర్తి, ఇందుకూరి వాసు, 1వ వార్డు మెంబర్ సాగిరాజు సురేంద్ర వర్మ, బొక్కా రామకృష్ణ మాచవరపు తలుపులు, తడాల ప్రసాద్, ఆకుల దుర్గా ప్రసాద్, పర్వతిన వీర్రాజు, గొడవర్తి ఎర్రబ్బు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి సహాయ నిధి

# పేదలకు ఆపన్న హస్తం

**నీరుకొండ వీరన్న చౌదరి**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడే వారికి ప్రధానమంత్రి సహాయ నిధి ఒక ఆపన్న హస్తమని రాజా నగరం నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయ కులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. మంగళవారం మండల కేంద్రం శెట్టిబలిజ పేటకు చెందిన పిల్లి రామకృష్ణ ఇటీవల కాలంలో బోన్ మేరో సంబంధిత అనారోగ్యంతో వైద్య సేవలు పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో రామకృష్ణ అక్క పిల్లి కుమారి మండల బిజెపి అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి దృష్టికి తీసుకురావడంతో పిల్లి రామకృష్ణ ఆర్థిక సమస్యను పార్లమెంట్ అధ్యక్షరాలు దగ్గుపాటి పూరందేశ్వరి మరియు నీరుకొండ వీరన్న చౌదరి దృష్టికి తీసుకువెళ్లడంతో ప్రధానమంత్రి సహాయనిధి ద్వారా మండల అధ్యక్షురాలు అధ్యక్షతన నీరుకొండ వీరన్న చౌదరి బాధిత కుటుంబమైన పిల్లి రామకృష్ణకు మూడు లక్షల రూపాయల చెక్కును కూటమి నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న మా సమస్యపై తక్షణమే స్పందించి మాకు తక్షణ సాయం అందించిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పిల్లి కుమారి అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి తెలియజేస్తూ మండలంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ హాస్పటల్ బిల్లుల వలన పేద ప్రజలు అప్పుల్లో కూరుకుపోకుండా ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా తగిన ఆర్థిక సహకారాన్ని అందించడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆమె అన్నారు. ఈ నేపథ్యంలోనే వీరన్న చౌదరి తెలియజేస్తూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా సకాలంలో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ప్రతి రాష్ట్రంలో బిజెపి పాలన సక్రమంగా సాగుతుంది కనుక ప్రజలు మూడోసారి బిజెపి ప్రభుత్వానికి అవకాశం కల్పించారని రాబోయే 15 సంవత్సరాల పాటు బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని వీరన్న చౌదరి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వలవల రాజా,గూడపాటి జయరాం,దాసరి సుబ్బారావు,తోలేటి బాబు,నాళం లక్ష్మణరావు,రుద్రం నాగు,సాంబేలపు బాలయోగి,ఖండవల్లి సాయి,కరోతు లక్ష్మీ, కోటా కృష్ణకుమారి,కర్రి వీరబాబు,కుచ్చర్ల చంటి పలువురు కూటమి నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బొడ్డు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ మహేంద్రవరం రుడాచైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న కంటే సత్యనారాయణ (బూరుగుపూడి) 36,386/-రూపాయలు, జల్లిం కట్టమ్మ (బుచ్చింపేట) 41,112/-, సింగిలిదేవి బాబ్జి (బుచ్చింపేట) 42,515/-,కోరుమిల్లి ఆరవల రాజు (శ్రీరంగపట్నం)60,000/-, చిక్కిరెడ్డి దుర్గ (పశ్చిమ గోనగూడెం) 30,786/-,కంచి భూలక్ష్మి(పశ్చిమ గోనగూడెం)28,400/,మెరిసి సంధ్య(గరగలం పాలెం)25400/-,దాసరి లక్ష్మిదుర్గ (కనుపూరు)30 వేల రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కంటే నాగకేశవరావు, అడపా వీరబాబు, దూది కాంతారావు, రొంగల శ్రీనివాస్, కొయ్యే సామ్యూల్, కుచ్చు చెల్లారావు, కోర్పు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### మండల మహిళా సమాఖ్య నందు

# నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల మహిళా సమాఖ్య నందు ఈ నారి మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ 288 మందికి మండల సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణకుమారి ఆధ్వర్యంలో విడతలు వారీగా నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఏపిఎం సూరమ్మ మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పూర్తిగా వివరించారు. మండల టిఓటి పర్సన్ మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని నిరుపేదలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయాలని సంఘాలకు తగు శిక్షణ ఇచ్చి సంఘం కట్టు బాట్లు, పంచ సూత్రాలు, నాయకత్వ మార్పిడి ఆర్థిక వనరులు అందచేయడం, రుణాలన్నీ సభ్యులకు అందే లా చేయాలని, డిజిటల్ లిటరసీ మీద అవగాహన కల్పించాలని పొదుపు, అప్పులు మొదలగు అంశాలపై చర్చించారు. సంఘ సభ్యులందరూ వ్యక్తిగత వివరాలు ఈ నారి దగ్గర ఉండాలని అన్నారు. మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ వారు సభ్యుల యొక్క జీవనోపాదులు చేసే వారిని గుర్తించి తగు అవగాహన కల్పించాలని మరియు కొత్త జీవనోపాదులు గుర్తించి రుణాలు అందించి ఆర్థికంగా మరింత బలపడే విధంగా చేయాలని అన్నారు. సంఘం అన్ని వివరాలు మన డబ్బులు, మన లెక్కలు యాప్ ద్వారా అన్ని వివరాలు సంఘ సభ్యులందరికీ తెలిసే విధంగా సభ్యులకు యాప్ ఇన్స్టాల్ చేయించాలని చెప్పారు. సమావేశం రోజున పుస్తక నిర్వహణ జరగాలని మరియు ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ హరిబాబు,ధారా లక్ష్మి,వెంకటలక్ష్మి, మరియు ఈనారి మరియు కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్ వారు పాల్గొన్నారు.

## కుంతిదేవి వార్షికోత్సవానికి కంబాల లక్ష రూపాయలు విరాళం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం కాపవరం లోని కుంతిదేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆలయ కమిటీసభ్యులకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. కంబాల కాపవరంలోని కుంతీదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీసభ్యులకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల నగదు అందజేశారు. ఆలయ కమిటీసభ్యులు కంబాలకు పూలమాలవేసి సాల్వాతో ఘనంగా సత్కరించి,మేమేంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, పేదలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. అన్ని గ్రామాలలో కూడా కుంతీదేవి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు,బీజేపీ నాయకులు, ఆలయ కమిటీసభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సాయం అందించిన బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం గ్రామానికి చెందిన చింటే లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం సహాయము నిమిత్తం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను కలువగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.4,00,000/-లుసహాయం చేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సంబంధిత పత్రాలను రాజమండ్రి కార్యాలయము నందు అందజేశారు.

### శబరిమల ఆలయంలో

# బంగారం చోరీ కేసు కీలక మలుపు..

## రంగంలోకి ఈడీ..!

శబరిమల ఆలయంలో బంగారం చోరీ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్..విచారణలో వేగం పెంచింది. కేరళతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని 21 ప్రదేశాల్లో జుణ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేశాయి. కేరళ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అధికారులు.. తిరువనంతపురంలోని దేవస్థాన బోర్డు హెడ్‌క్వార్టర్స్, ఇతర నిందితుల ఇళ్లలో సోదాలు చేశారు.




శబరిమల ఆలయంలో బంగారం చోరీ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్..విచారణలో వేగం పెంచింది. కేరళతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని 21 ప్రదేశాల్లో జుణ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేశాయి. కేరళ పోలీసుల ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అధికారులు.. తిరువనంతపురంలోని దేవస్థాన బోర్డు హెడ్‌క్వార్టర్స్, ఇతర నిందితుల ఇళ్లలో సోదాలు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్?లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ తనిఖీలు చేశారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం.. శబరిమల ఆలయం నుంచి అంచనాకు మించి బంగారం చోరీ అయినట్టు గుర్తించింది. ఆలయంలోని ద్వారపాలక విగ్రహాలు, ఆలయ గర్భగుడి తలుపు రెక్కల నుంచి బంగారం మాయమైనట్లు రెండు కేసులు నమోదు చేసింది. అయితే బంగారం చోరీ రెండు కళాకృతులకే పరిమితం కాలేదని సిట్? తెలిపింది. సన్నిధానం తలుపులకు ఉన్న ఆకృతులతో పాటు శివుడి విగ్రహం, ఆర్చ్, ద్వారపాలక విగ్రహాలు సహా 7ఆకృతుల్లో పసిడి చోరీ అయిందని రిపోర్టు సమర్పించింది. ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ విగ్రహాల బాధ్యతలు చేపట్టాక 4.50 కేజీల మేర బంగారాన్ని రికార్డుల్లో రాగి అని మార్చారని పేర్కొంది. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ వద్ద ఓ రసాయన మిశ్రమాన్ని ఉపయోగించి బంగారాన్ని వేరుచేశారని, ప్రస్తుతం అది బళ్లారి నగల వ్యాపారి వద్ద ఉందని సిట్ తన నివేదికలో పేర్కొన్నది. 2019లో స్మార్ట్ క్రియేషన్స్ వద్ద ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియలో బంగారం చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇక ఈ వ్యవహారంలో ఆలయ ప్రధాన పూజారి సహా 12 మందిని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేశారు.

### టెన్త్ పాసైన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో

# ఉద్యోగాలు.. నెలకు రూ.46 వేల జీతం




దేశ వ్యాప్తంగా ఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచుల్ల ఆఫీస్ అటెండెంట్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 572 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 4, 2026వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు...

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. దేశ వ్యాప్తంగా ఉన్న బ్రాంచుల్ల ఆఫీస్ అటెండెంట్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 572 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 4, 2026వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి పాసైన వారు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోండి.. ఆఫీస్ అటెండెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు పదో తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2026, జనవరి 1వ తేదీ నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు కలిగిన వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 4, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్? అభ్యర్థులు రూ.450, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, ఈఎస్ఎం అభ్యర్థులు రూ.50 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. రాత పరీక్ష ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.46,029 చొప్పున జీతంగా చెల్లిస్తారు.

### ఇదో కామ కహానీ..

# ఈ హీరోయిన్ గోల్డ్ స్మగ్లర్..

## ఆమె తండ్రేమో ఏకంగా అమ్మాయిలతో అలా.. కట్ చేస్తే..



కర్నాటక సీనియర్ ఐపీఎస్, డీజీపీ రామచంద్రరావు రాసలీల వ్యవహారంపై సీఎం సిద్దరామయ్య సీరియస్ అయ్యారు. రామచంద్రరావును సస్పెండ్ చేస్తూ సమగ్ర విచారణకు ఆదేశించారు. ఎంక్వయిరీ ముగిసేవరకు సస్పెన్షన్ కొనసాగుతుందని సర్కార్ స్పష్టం చేసింది. అయితే.. ఇంకా దర్యాప్తు అధికారిని నియమించలేదని.. త్వరలో నియమిస్తామని కర్నాటక హోంమంత్రి పరమేశ్వర్ తెలిపారు.. కర్నాటక సీనియర్ ఐపీఎస్, డీజీపీ రామచంద్రరావు రాసలీల వ్యవహారంపై సీఎం సిద్దరామయ్య సీరియస్ అయ్యారు. రామచంద్రరావును సస్పెండ్ చేస్తూ సమగ్ర విచారణకు ఆదేశించారు. ఎంక్వయిరీ ముగిసేవరకు సస్పెన్షన్ కొనసాగుతుందని సర్కార్ స్పష్టం చేసింది. అయితే.. ఇంకా దర్యాప్తు అధికారిని నియమించలేదని.. త్వరలో నియమిస్తామని కర్నాటక హోంమంత్రి పరమేశ్వర్ తెలిపారు. ధనమాన ప్రాణాలు కాపాడాల్సిన పోలీసాఫీసరై ఉండి కూతురు వయసున్న అమ్మాయిలతో కులుకుతున్న రామచంద్రరావు డర్టీ పిక్చర్ కెమెరాలకు చిక్కింది. ఒకసారి కాదు పలుమార్లు. ఆ కంటెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతోంది. కామఖాకీ అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ రామచంద్రారావు మాత్రం తాను సుద్దపూస అంటున్నారు. ఆ వీడియోలన్నీ అవాస్తవాలంటూ పేర్కొన్నారట.. సాక్షాత్? హోంమంత్రి పరమేశ్వర్ కొలార్‌లో మీడియాకు ఈ ముచ్చట్ల చెప్పారు. డీజీపీ రామచంద్రారావు వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారుతుందా? అన్న మీడియా ప్రశ్నకు పరమేశ్వర్ స్పందించారు. అందుకే కదా సస్పెండ్ చేశామన్నారు. విచారణకు ఆదేశించాం కానీ..ఇంకా ఎంక్వయిరీ ఆఫీసర్‌ను నియమించలేదన్నారు. విచారణ ముగిసి నివేదిక వచ్చాక చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని సెలవిచ్చారు మంత్రి పరమేశ్వర్.

**బంగారం స్మగ్లింగ్ చేస్తూ అడ్డంగా బుక్కయిన కూతురు..**

నటి రన్యారావుకు రామచంద్రారావు స్టెప్ ఫాదర్? గోల్డ్ స్మగ్లింగ్‌కు ఆమెను ప్రొత్సహించింది అతనేనని రామచంద్రారావుపై ఆరోపణలున్నాయి. ఇప్పుడు రామచంద్రారావు బ్లూ ఫ్లేమ్స్ ఇటు బయట అటు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఒక్కసారి.. రెండుసార్లు కాదు పలుమార్లు అవే తుంటరి చేష్టలతో ఆయన కెమెరాకు చిక్కడం కర్నాటక రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. తన కూతురు వయస్సున్న అమ్మాయితో రొమాన్స్ చేస్తూ ఆయన దొరికిపోవడం సంచలనం రేపుతోంది. ముద్దులు.. కౌగిలింతలతో రెచ్చిపోయాడు డీజీపీ రామచంద్రారావు. పౌరహక్కులను కాపాడాలని ఆయన్ను సివిల్‌రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ డీజీపీగా కర్నాటక ప్రభుత్వం నియమిస్తే డర్టీ పిక్చర్‌తో ఇలా కాంట్రావర్సీ ఫ్రేమ్‌లోకి వచ్చారు రామచంద్రరావు.. అయితే ఈ వివాదం నడుస్తుండగా.. రామచంద్రరావు కుమార్తె రాన్యా రావు ఇప్పటికే జైలులో శిక్ష అనుభవిస్తుండటం గమనార్హం. గతేడాది రన్యారావు భారీ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో పట్టుబడి బెంగళూరు జైలులో శిక్ష అనుభవిస్తోంది.. ఈ క్రమంలోనే తండ్రి రాసలీలల వ్యవహారం తెరపైకి రావడం కలకలం రేపింది.

# ఇంటిలో వేప చెట్టు ఉండటం మంచిదేనా..?

ఇంటిలో చెట్లు ఉండటం సహజం. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ అందమై మొక్కలు, చెట్లను పెంచుకుంటారు. కొంత మంది ఆరోగ్యానికి మంచిది, స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని వేప చెట్టును ఇంటి వద్ద పెట్టుకుంటారు. అయితే మీరు ఎప్పుడైనా ఆలోచించారా? వాస్తు శాస్త్రం ప్రకారం ఇంటిలో వేప చెట్టు ఉండటం మంచిదేనా? దీని గురించి వాస్తు శాస్త్ర నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు వివరంగా చూద్దాం. జ్యోతిష్య శాస్త్రంలో వాస్తు శాస్త్రానికి చాలా ప్రత్యేకత ప్రాముఖ్యత ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. అయితే చాలా మంది వేప చెట్టును పవిత్రమైనది గా భావించి, ఇంటిలో పెట్టుకుంటారు. కానీ ఇది సరైన దిశలో లేకపోతే అనేక సమస్యలు వస్తాయంటున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు. దీని గురించి పూర్తి



సమాచారం తెలుసుకుందాం. వేప చెట్టు ఇంటి వద్ద ఉండటం మంచిదే. కానీ ఇది ఎప్పుడూ ఇంటి ప్రధాన ద్వారానికి ఎదురుగా ఉండకూడదంట. అంతే కాకుండా ఇంటి నైరుతి లేదా దక్షిణ దిశలో వేప చెట్టు ఉండటం అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు. దీని వలన అనేక సమస్యలు వస్తాయంట. ఇంటి ముందు వేప చెట్టు ఉండటం వలన అది ప్రతి కూల శక్తిని సూచిస్తుంది. అంతే కాకుండా ఇంటిలో వివాదాలు, ఆర్థిక నష్టానికి కారణం అవుతుందంట. అందుకే ఇంటి ప్రధాన ద్వారం ముందు ఎట్టి పరిస్థితుల్లో కూడా వేప చెట్టు ఉండకూడదు. అలాగే మన ఇంటి వద్ద ఉండే వేప చెట్టు నీడ మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా మన ఇంటిపై పడకూడదంట. ఇది చాలా ప్రమాదకరం అని చెబుతున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు. ఇది నేరుగా ఇంటి మీద పడటం వలన ఛాయ దోషం కలుగుతుందంట. దీని కారణంగా ఇంటిలో అనేక సమస్యలు ఏర్పడుతాయి. ముఖ్యంగా ఇంటిలోని వారు ఎక్కువగా అనారోగ్య సమస్యల బారినపడుతారంట. ముఖ్యంగా దక్షిణ దిశలో వేప చెట్టు ఉంటే, దాని నీడ చాలా వరకు ఇంటిమీద పడుతుందంట. ఇక వేప చెట్టు ఇంటికి తూర్పు దిశలో ఉండాలంట. ముఖ్యంగా వేప చెట్టు వేర్లు మన ఇంటి పునాదిని తాకకూడదంట. అలా ఉన్నప్పుడు మాత్రమే ఎలాంటి వాస్తు దోషం కుటుంబం, ఇంటిపై ప్రభావం చూపదు అని చెబుతున్నారు వాస్తు శాస్త్ర నిపుణులు.

### మేరా భారత్ మహాన్..

# సముద్ర లోతుల్లో ఇస్రో సాహస ప్రయోగం..

భారత్ అంతరిక్ష ప్రయోగాల్లో మాత్రమే కాదు.. సముద్ర లోతుల్లో ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగాలు చేపడుతోంది. ఇప్పటికే గగన్ యాన్ కోసం సిద్ధమవుతున్న ఇస్రో రెండేళ్ల క్రితమే సముద్రంలో పరిశోధన కోసం సముద్రయాన్ ప్రాజెక్టును ప్రకటించి పరిశోధనలు ప్రారంభించింది. సముద్రం లోపల వేల మీటర్ల లోతున శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.. భారత్ చేపట్టిన సముద్ర యాన్ ప్రత్యేకతలు ఏంటో చూద్దాం.. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. ఈ ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు. అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్,



రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద, మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సముద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూనే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు.

బిజినెస్ వాయిస్

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్స్..

## ఒక్క రోజులోనే రూ. 9 లక్షల కోట్ల నష్టం!



స్టాక్ మార్కెట్ క్షీణత కారణంగా పెట్టుబడిదారులు గణనీయమైన నష్టాలను చవిచూశారు. ఈ నష్టం దీూజు మార్కెట్ క్యాప్‌కు సంబంధించినది. ఒక రోజు ముందు రూ.4,65,68,777.25 కోట్లుగా ఉన్న దీూజు మార్కెట్ క్యాప్ మంగళవారం రూ.4,57,15,068.67 కోట్లకు పడిపోయింది. అంటే ట్రేడింగ్ సెషన్‌లో పెట్టుబడిదారులు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపు, పీస్ బోర్డులో చేరకూడదని ఫ్రాన్స్ పట్టుబట్టడం ప్రపంచ స్టాక్ మార్కెట్లలో మరోసారి క్షీణతకు దారితీశాయి. భారత స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ 1,073.91 పాయింట్లకు పైగా పడిపోయింది. సెన్సెక్స్ వరుసగా రెండు రోజులు 1,300 పాయింట్లకు పైగా పడిపోయింది. తత్ఫలితంగా స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు మంగళవారం రూ.9 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఇప్పటివరకు రెండు రోజుల్లో రూ.11.50 లక్షల కోట్లు నష్టపోయారు. ఫ్రాన్స్, ట్రంప్ మధ్య వాణిజ్య యుద్ధం స్టాక్ మార్కెట్ క్షీణతకు ఏకైక కారణం కాకపోయినా, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు, పేలవమైన మూడవ త్రైమాసిక ఆదాయాలు, ఆసియా మార్కెట్లలో క్షీణత, రూపాయి పతనం, సుంకాలపై అమెరికా కోర్టు నిర్ణయం కోసం వేచి ఉండటం, నిఫ్టీ గడువు, ప్రభుత్వ రంగ బ్యాంకు షేర్లలో క్షీణత కొన్ని ప్రధాన కారణాలు. మంగళవారం స్టాక్ మార్కెట్ గణనీయమైన క్షీణతను చూసింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కీలక సూచీ సెన్సెక్స్ మధ్యాహ్నం 3:10 గంటలకు 960.77 పాయింట్లు తగ్గి 82,280.61 వద్ద ట్రేడింగ్ జరిగిందని డేటా చూపించింది. ట్రేడింగ్ సెషన్?లో సెన్సెక్స్ 1,098.66 పాయింట్లు తగ్గి 82,147.52 వద్ద ఉంది. ఇది ఈ రోజు కనిష్ట స్థాయి. ముఖ్యంగా సెన్సెక్స్ రెండు రోజుల్లో 1,300 పాయింట్లకు పైగా పడిపోయింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కీలక సూచీ నిఫ్టీ 351.10 పాయింట్లు తగ్గి 25,235.95 వద్ద ట్రేడవుతోంది. ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ రోజులో అత్యంత కనిష్ట స్థాయి 25,233.70 కి చేరుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో నిఫ్టీ మరింత గణనీయమైన క్షీణతలను చూడవచ్చు.

**పెట్టుబడిదారులు రూ.9 లక్షల కోట్లు కోల్పోయారు:**

స్టాక్ మార్కెట్ క్షీణత కారణంగా పెట్టుబడిదారులు గణనీయమైన నష్టాలను చవిచూశారు. ఈ నష్టం దీూజు మార్కెట్ క్యాప్‌కు సంబంధించినది. ఒక రోజు ముందు రూ.4,65,68,777.25 కోట్లుగా ఉన్న దీూజు మార్కెట్ క్యాప్ మంగళవారం రూ.4,57,15,068.67 కోట్లకు పడిపోయింది. అంటే ట్రేడింగ్ సెషన్?లో పెట్టుబడిదారులు రూ.9,02,669.32 కోట్లు కోల్పోయారు. రెండు రోజుల క్షీణతను పరిగణనలోకి తీసుకుంటే పెట్టుబడిదారులు రూ.2.50 లక్షల కోట్లకు పైగా కోల్పోయారు. అంటే స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు రెండు రోజుల్లో రూ.11.50 లక్షల కోట్లకు పైగా కోల్పోయారు.

# రికార్డ్ స్థాయిలో సిల్వర్ ధర..

## ఎంత పెరిగిందో తెలిస్తే మైండ్ బ్లాంకే..!



దేశంలో బంగారం, వెండి ధరలకు రెక్కలొస్తున్నాయి. రికార్డు స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. జనవరి 20న సిల్వర్ పై భారీగా పెరిగింది. వెండి ధరల పెరుగుదల తగ్గే సూచనలు కనిపించడం లేదు. 3 లక్షల మార్కును తాకిన తర్వాత కూడా వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధరల పెరుగుదల తగ్గే సూచనలు కనిపించడం లేదు. 3 లక్షల మార్కును తాకిన తర్వాత కూడా వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. మంగళవారం వీజఅ ఎక్స్ఛేంజ్‌లో వెండి ధరలు 2.48 శాతం లేదా 7,701 రూపాయలు పెరిగి కిలోగ్రాముకు 3,17,976 రూపాయల వద్ద ట్రేడవుతున్నాయి. ఇంతలో, కామెక్స్?లో వెండి దాదాపు 6 శాతం పెరిగి ఔన్సుకు వి94.74 కు చేరుకుంది. జనవరి 20న సాయంత్రం సమయానికి కిలో వెండిపై రెండో దఫా మరో రూ.10 వేలు పెరిగింది. మొత్తం ఈ రోజు రూ.22,000 వరకు ఎగబాకింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.3,40,000 వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం రికార్డు స్థాయిలో దూసుకుపోతోంది. తులం బంగారంపై ఏకంగా 2130 వరకు పెరిగి ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,370 వద్ద ట్రేడవుతోంది. అంటే తులం కొనుగోలు చేయాలంటే రూ. లక్షా 50 వేలు పెట్టుకోవాల్సిందే.

**వెండి ఎందుకు పెరిగింది?**

డిమాండ్ పెరగడం, బలహీనమైన ఖూ డాలర్ కారణంగా వెండి ధరలు పెరిగాయి. నాటో మిత్రదేశమైన డెన్మార్క్ నుండి గ్రీన్‌ల్యాండ్‌ను కొనుగోలు చేయడానికి ట్రంప్ ప్రయత్నాలను వేగవంతం చేయడంతో డాలర్ విలువ తగ్గుతోంది. ఇప్పుడు, యూరోపియన్ యూనియన్ కూడా ప్రతీకార చర్యలను పరిశీలిస్తోంది. ఇది భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను గణనీయంగా పెంచుతుంది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, నాటో మిత్రదేశాల పట్ల అమెరికా మరింత దూకుడుగా వ్యవహరించడం ఆర్థిక మార్కెట్లను కుదిపేసింది. సురక్షితమైన పెట్టుబడులకు డిమాండ్‌ను పెంచింది.

# బిడ్డ అంటే ఎంత ప్రేమనో..

## ఏకంగా 3 కిలోల వెండితో వెడ్డింగ్ కార్డు ప్రింట్ చేయించిన తండ్రి..!

మీరు చాలా వెడ్డింగ్ కార్డులను చూసి ఉంటారు. కొన్నిసార్లు ఖరీదైన కాగితం, కొన్నిసార్లు వెల్వెట్ పెట్టెలు, డిజిటల్ కార్డులు కూడా. కానీ రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఒక తండ్రి తన ముద్దుల కుమార్తె వివాహం కోసం ఒక ప్రత్యేకమైన కార్డును సృష్టించాడు. అది రాబోయే తరాలకు ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. మీరు చాలా వెడ్డింగ్ కార్డులను చూసి ఉంటారు. కొన్నిసార్లు ఖరీదైన కాగితం, కొన్నిసార్లు వెల్వెట్ పెట్టెలు, డిజిటల్ కార్డులు కూడా. కానీ రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఒక తండ్రి తన ముద్దుల కుమార్తె వివాహం కోసం ఒక ప్రత్యేకమైన కార్డును సృష్టించాడు. అది రాబోయే తరాలకు ఒక చక్కటి ఉదాహరణగా నిలుస్తుంది. జైపూర్‌కు చెందిన శివ్ జ్యువెలర్ వ్యాపారి కుమార్తె శ్రుతి వివాహానికి దాదాపు రూ. 25 లక్షల విలువైన 3 కిలోల స్వచ్ఛమైన వెండిని ఉపయోగించి అద్భుతమైన 'వివాహ ఆహ్వానం'ను రూపొందించాడు. ఈ కార్డు అత్యంత అద్భుతమైన లక్షణం దాని డిజైన్. 128 వేర్వేరు ముక్కలతో తయారు చేసిన ఈ కార్డులో ఒక్క మేకు, స్క్రూ కూడా ఉపయోగించలేదు. ఇది స్వచ్ఛమైన వెండితో పురాతన చేతిపనుల పరిపూర్ణ సమ్మేళనంతో చెక్కడం జరిగింది. శివ్ జ్యువెలర్ తన కుమార్తె వివాహానికి బంధువులే కాకుండా విశ్వంలోని అన్ని దేవుళ్లు, దేవతలు కూడా సాక్ష్యమివ్వాలని కోరుకున్నాడు. అందువల్ల, ఈ 8 × 6.5-అంగుళాల కార్డులో 65 మంది దేవుళ్లు, దేవతల క్లిష్టమైన చిత్రాలతో చెక్కారు.




**కుడి-ఎడమ: శివుడు, పార్వతి దేవి, విష్ణువు, లక్ష్మీ దేవి విగ్రహాలు.**

అతి ముఖ్యమైనది: ఈ కార్డులు శ్రీకృష్ణుని జీవిత సంఘటనలు, విష్ణువు దశావతారాలు, దక్షిణ భారత శైలి తిరుపతి శ్రీవెంకటేశ్వరుడి దర్శనాన్ని వర్ణించారు.

బయటి పొర: లక్ష్మీదేవి, సూర్యభగవానుడి ఎనిమిది రూపాలతో చెక్కడంతో మరింత గొప్పగా తీర్చిదిద్దారు. ఈ ప్రత్యేకమైన బహుమతిని సృష్టించడానికి శివ్ జోహ్రీకి ఒక సంవత్సరం పట్టింది. "సుమారు ఆరు నెలల పాటు చర్చించిన తర్వాత, కూతురికి తరతరాలుగా గుర్తుండిపోయేలా ఏదైనా ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. కూతురి వివాహానికి అందరు దేవుళ్లు, దేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాను" అని ఆయన వివరించారు. కార్డు చుట్టూ ఏనుగులు పూల వర్షం కురిపించాయి, వాటి పేర్లు కూడా వెండిపై చెక్కారు. ఆ సొగసైన కార్డు మధ్యలో వధూవరుల పేర్లు (శృతి - హర్ష్) ఉన్నాయి. లోపల, కుటుంబ సభ్యులందరి పేర్లు కూడా సాంప్రదాయకంగా వెండిపై చెక్కబడి ఉంటాయి.

# మీరు బంగారం, వెండి నుండి సంపాదిస్తున్నారా?



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. అయితే మీరు బంగారం, వెండి నుంచి సంపాదిస్తున్నట్లయితే జాగ్రత్తగా ఉండటం మంచిది. మీరు బంగారం, వెండి నుంచి సంపాదన వస్తున్నట్లయితే ఈ కీలక విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.. భారతదేశంలో బంగారం, వెండిని కేవలం ఆభరణాలుగా మాత్రమే కాకుండా నమ్మకమైన పెట్టుబడి సాధనాలుగా కూడా పరిగణిస్తారు. అయితే వాటిలో పెట్టుబడి పెట్టేటప్పుడు ధరలపై శ్రద్ధ వహించడం, అలాగే పన్ను నియమాలను అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం, వెండిపై పన్ను ప్రధానంగా రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది. పెట్టుబడి రకం, హోల్డింగ్ వ్యవధి. పెట్టుబడిని సకాలంలో తిరిగి పొందకపోతే పెట్టుబడిదారులు వేల రూపాయల అదనపు పన్నులు చెల్లించాల్సి రావచ్చు.

నగలు కొనడం ఖరీదైనది:

చార్టర్డ్ అకౌంటెంట్ హితేష్ జైన్ ప్రకారం.. భౌతిక బంగారం, వెండి లేదా డిజిటల్ బంగారం కొనుగోలుపై 3% జీఎస్టీ చెల్లించాలి. నగలు కొనుగోలు చేస్తే తయారీ ఛార్జీలపై విడిగా 5% జిఎస్‌టి కూడా విధిస్తారు. అయితే ఈ జిఎస్‌టిని తరువాత మూలధన లాభాల పన్నుకు సర్దుబాటు చేయలేము. పెట్టుబడిదారుడు బంగారం లేదా వెండిని అమ్మినప్పుడు మూలధన లాభాల పన్ను వర్తిస్తుంది. మీ వద్ద 24 నెలల కంటే ఎక్కువ కాలం బంగారం లేదా వెండి ఉన్నట్లయితే అది దీర్ఘకాలిక మూలధన లాభంగా పరిగణిస్తారు. అలాగే 12.5% పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మీరు దానిని 24 నెలల కంటే తక్కువ కాలంలో విక్రయిస్తే అది స్వల్పకాలిక మూలధన లాభంగా పరిగణిస్తారు. మీ ఆదాయపు పన్ను స్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారని గుర్తించుకోండి.

**గోల్డ్ బాండ్ నియమాలు:**

సావరిన్ గోల్డ్ బాండ్ పెట్టుబడిదారులకు నియమాలు కొద్దిగా భిన్నంగా ఉంటాయి. ఈ బాండ్లపై వచ్చే 2.5% వార్షిక వడ్డీ పూర్తిగా పన్ను విధించదగినది. అయితే పెట్టుబడిదారుడు 8 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ సమయంలో బాండ్‌ను రీడీమ్ చేసుకుంటే మూలధన లాభాలు పూర్తిగా పన్ను రహితంగా ఉంటాయి. 12 నెలల్లోపు విక్రయిస్తే స్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారు. 12 నెలల తర్వాత విక్రయిస్తే 12.5% ఎల్‌టిసిజి పన్ను చెల్లించాలి. బంగారం, వెండి ఇటిఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్లలో కూడా హోల్డింగ్ వ్యవధి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 12 నెలల వరకు ఉంచుకుంటే జీఎస్టీ వర్తిస్తుంది. అలాగే 12 నెలల కంటే ఎక్కువ కాలం ఉంచితే జీఎస్టీ వర్తిస్తుంది. ఒక పెట్టుబడిదారుడు రూ.2 లక్షల లాభం పొంది, ఒక రోజు ముందు పెట్టుబడిని విక్రయిస్తే, వారు సుమారు రూ.36,400 అదనపు పన్ను చెల్లించాల్సి ఉంటుందని పన్ను నిపుణులు సూచిస్తున్నారు.

**పన్ను ఆదా చేయడానికి నియమాలు ఇవే..**

ఓదార్పుకరమైన విషయం ఏమిటంటే పన్ను ఆదా ఎంపికలు కూడా ఉన్నాయి. బంగారం లేదా వెండి అమ్మకం ద్వారా దీర్ఘకాలిక మూలధన లాభాలు వస్తే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54ఖీ కింద పన్ను మినహాయింపు పొందడానికి నివాస ఆస్తిలో పెట్టుబడి పెట్టవచ్చు. మొత్తంమీద బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టే ముందు పన్ను నియమాల గురించి సరైన అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా లాభాలను పొందవచ్చు. అలాగే పన్ను భారాన్ని తగ్గించవచ్చు.

# కప్పు ఛాయ్ రూ.780, ప్లేట్ పోహా పోహాకు రూ.1512..

ఒక కప్పు ఛాయ్ రూ.780 మాత్రమే, అలాగే ఒక ప్లేట్ పోహా రూ.1512 మాత్రమే. ఏమిటీ ఈ ధరలను చూసి షాక్ అయ్యారా ఇవి మన దేశంలో కాదులె. ఓ బీహారీ వ్యాపారీ తన అల్పాహారాలను అమెరికాలో అమ్ముతున్న తీరు ఇది. ఇండియన్ ఫుడ్‌కు ప్రపంచ వ్యాప్తంగా... ఒక కప్పు ఛాయ్ రూ.780 మాత్రమే, అలాగే ఒక ప్లేట్ పోహా రూ.1512 మాత్రమే. ఏమిటీ ఈ ధరలను చూసి షాక్ అయ్యారా ఇవి మన దేశంలో కాదులె. ఓ బీహారీ వ్యాపారీ తన అల్పాహారాలను అమెరికాలో అమ్ముతున్న తీరు ఇది. ఇండియన్ ఫుడ్‌కు ప్రపంచ వ్యాప్తంగా యమ క్రేజ్ ఉంటుంది. వివిధ దేశాల్లో భారతీయ రెస్టారెంట్లు విరివిగా వెలుస్తుంటాయి. ఇక భారతీయ స్ట్రీట్‌ఫుడ్స్‌ను అమెరికన్స్ ఎంజాయ్ చేస్తుంటారు. బీహార్‌కు చెందిన ఒక వ్యాపారి సాంప్రదాయ భారతీయ అల్పాహారాలకు తనదైన ప్రత్యేకతను జోడించి సోషల్ మీడియా దృష్టిని ఆకర్షించాడు. అతని పేరు ప్రభాకర్ ప్రసాద్. ఈ వ్యక్తి తనను తాను "బిహారీ చాయ్‌వాలా" అని పిలుచుకుంటాడు. లాస్ ఏంజిల్స్ వీధుల్లో టీ, పోహాను విపరీతంగా అధిక ధరలకు అమ్ముతున్నాడు. ఒక కప్పు టీకి రూ. 782 (వి8.65), ఒక ప్లేట్ పోహాకు రూ. 1,512 (వి16.80). అతని ఉత్పత్తులు వాటి ప్రత్యేకత, అధిక ధర కారణంగా ఆన్‌లైన్‌లో చాలా చర్చకు దారితీశాయి. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా @chaiguy_la ద్వారా, ప్రసాద్ తాను ప్రతిరోజూ తన సమయాన్ని ఎలా గడుపుతాడో, తన చుట్టూ ఉన్న సమాజంతో ఎలా మమేకమవుతాడో, అలాగే ఈ ప్రాంతంలోని ప్రజలలో తన ఆహారం ఎందుకు అంత ప్రాచుర్యం పొందిందో పోస్ట్ చేస్తాడు. అతను జుట్టు పొడవుగా పెంచి, మీసం కలిగి ఉన్న తీరు కారణంగా ప్రజలు అతన్ని "లాస్ ఏంజిల్స్ జీసస్ క్రైస్ట్" అని పిలుస్తున్నారు. బీహార్?లోని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు భౌతికంగా దూరంగా ఉన్నప్పటికీ, అతను అనర్గళంగా హిందీ మాట్లాడటం ద్వారా, తన వినియోగదారులకు అద్భుతమైన సేవను అందించడం ద్వారా తన బిహారీ



వారసత్వాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం అతనికి 5000 కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు. అతని వీడియో అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వైరల్ అయింది. అతని వీడియోలకు వేలాది లైక్‌లు, కామెంట్లు, షేర్లు వచ్చాయి.

# చిన్న ముంబాయిలో ఎంత ఘోరం..

## తల్లీకొడుకుల ప్రాణాలు బలి తీసుకున్న మైక్రో వ్యాపారులు..






బాపట్ల జిల్లా చీరాలలో ఘోరం జరిగింది.. మైక్రో ఫైనాన్షియర్ల వేధింపులు భరించలేక చిరు వ్యాపారం చేసుకుంటున్న తల్లీకొడుకులు ఆత్మహత్య చేసుకున్నారు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఈనెల 13వ తేదిన జరిగింది. ఒంటిపై పెట్రోల్? పోసుకుని తల్లీకొడుకులు నిప్పంటించుకున్న ఘటనలో అదేరోజు తల్లి మృతి చెందగా, తాజాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొడుకు కూడా చనిపోయాడు.

బాపట్ల జిల్లా చీరాలలో ఘోరం జరిగింది.. మైక్రో ఫైనాన్షియర్ల వేధింపులు భరించలేక చిరు వ్యాపారం చేసుకుంటున్న తల్లీకొడుకులు ఆత్మహత్య చేసుకున్నారు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఈనెల 13వ తేదిన జరిగింది. ఒంటిపై పెట్రోల్? పోసుకుని తల్లీకొడుకులు నిప్పంటించుకున్న ఘటనలో అదేరోజు తల్లి మృతి చెందగా, తాజాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొడుకు కూడా చనిపోయాడు. ఈ ఘటన చీరాలలో కలకలం రేపింది. మైక్రో ఫైనాన్సియర్ల ఆగడాలను అరికట్టి తల్లీకొడుకుల మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. అయితే ఇంత వరకు నిందితులను అరెస్ట్? చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**రెచ్చిపోతున్న ఫైనాన్స్ వ్యాపారులు..**

చిన్న ముంబాయిగా పేరున్న చీరాలలో మైక్రో ఫైనాన్స్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. వడ్డీల మీద వడ్డీలు వేసి చిరువ్యాపారులను జలగల్లా పట్టిపీడిస్తున్నారు. వీరి బారిన పడి ఎంతోమంది అధిక వడ్డీలు చెల్లించలేక ఆస్తులు, ఆప్తులను కోల్పోతున్నారు. మరికొందరు ఎవరికీ చెప్పుకోలేక, పరువు పోయిందన్న బాధతో ఆత్మహత్యలకు తెగబడుతున్న ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా చీరాలలో చిరువ్యాపారం చేసుకునే తల్లీకొడుకులు మైక్రో ఫైనాన్షియర్ల వేధింపులు తట్టుకోలేక ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పగించుకోవడంతో 90 శాతం గాయాలపాలై మృత్యువాత పడ్డారు.

**తండ్రి అనారోగ్యంతో, తల్లీకొడుకు అప్పుల బాధతో మృత్యువాత..**

బాపట్లజిల్లా చీరాల కొట్లబజారులో నివాసం ఉండే 55 ఏళ్ల వేముల సుజాత, 23 ఏళ్ళ ఆమె కుమారుడు సాయి రైల్వేస్టేషన్ దగ్గర చిన్న టిఫిన్ బండి పెట్టుకుని జీవిస్తున్నారు. సుజాత భర్త అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ పోషణ ఆమెపై పడింది. ఎదిగొచ్చిన కొడుకును తోడు తీసుకుని రైల్వేస్టేషన్ దగ్గర తోపుడు బండిపై టిఫిన్? బండి పెట్టుకుని చిరువ్యాపారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మైక్రో ఫైనాన్సియర్ల దగ్గర అప్పు తీసుకున్నారు. ఎంత కట్టినా అసలు తీరకపోగా ఇంకా వడ్డీలు కట్టాలంటూ వడ్డీ వ్యాపారులు తీవ్రంగా ఒత్తిడి పెంచడంతో ఆ తల్లీకొడుకులు భరించలేక పోయారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన తల్లీకొడులు తమ గోడును ఎవరికీ చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నారు. ఈ నెల 13న వేటపాలెం మండలం శ్రీనివాసనగర్ సమీప పొలాల్లో పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బంధువులు, స్నేహితులు ఇద్దర్నీ చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తల్లి సుజాత మృతి చెందింది. కొడుకు సాయిను మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు జీజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయి ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశాడు. తోటి వ్యాపారి మృతి చెందడంతో సంతాపం తెలుపుతూ సోమవారం చీరాలలో టిఫిన్ బండ్లు మూసివేశారు. వడ్డీవ్యాపారుల వేధింపుల వల్లే తాము చనిపోవాలని నిర్ణయించుకుని ఒంటిపై పెట్రోల్? పోసుకుని నిప్పంటించుకున్నామని 90 శాతం కాలిన గాయాలైన సాయి.. మరణించే ముందు మరణ వాంగ్మూలం ఇచ్చాడు.

కఠిన చర్యలు తీసుకోరా..?

చీరాలలో చిరువ్యాపారుల నుంచి కొందరు వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ వారిని మానసికంగా మనోవేదనకు గురిచేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. వడ్డీ వ్యాపారులు, డైలీ ఫైనాన్స్ వ్యాపారులను కట్టడి చేయాలని కోరుతున్నారు. తల్లీకొడుకులు మృతి చెందిన ఘటనలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, మున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

స్పందించని నేతలు, ప్రజా ప్రతినిధులు..

చీరాల పట్టణంలో ఇంత ఘోరం జరిగితే ఇటు రాజకీయ నేతలు, అటు పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటన జరిగిన సమయంలో సంక్రాంతి సంబరాల్లో మునిగిపోయిన నేతలు, పోలీసులు.. ఈ జంట ఆత్మహత్యలపై ఇప్పటికైనా సీరియస్‌గా దృష్టి పెట్టాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

పదో తరగతి అర్హతతో

# రైల్వేలో 22 వేల ఉద్యోగాలు..

## ఆన్‌లైన్ దరఖాస్తులు ఎప్పట్నుంచంటే..




రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు మరో శుభవార్త చెప్పింది. భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రైల్వే జోన్లలో దాదాపు 22 వేలకుపైగా గ్రూప్ డి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ మరి కొన్ని రోజుల్లో విడుదలకానుంది. ఈ మేరకు లెవల్ 1 పోస్టులకు సంబంధించి షార్ట్ ఉద్యోగ ప్రకటనను

నిరుద్యోగ అభ్యర్థులకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు మరో శుభవార్త చెప్పింది. భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రైల్వే జోన్లలో దాదాపు 22 వేలకుపైగా గ్రూప్ డి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ మరి కొన్ని రోజుల్లో విడుదలకానుంది. ఈ మేరకు లెవల్ 1 పోస్టులకు సంబంధించి షార్ట్? ఉద్యోగ ప్రకటనను తాజాగా జారీ చేసింది. తాజా ప్రకటన మేరకు జనవరి 21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం కావాల్సింది ఉండగా.. జనవరి 31నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆర్‌ఆర్‌బీ ప్రకటించింది. మార్చి 2 రాత్రి 11 గంటల 59 నిమిషాల వరకు అప్లై చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మొత్తం పోస్టుల్లో పాయింట్స్‌మన్, అసిస్టెంట్, ట్రాక్ మెయింటెయినర్, అసిస్టెంట్, అసిస్టెంట్ లోకో షెడ్, అసిస్టెంట్ ఆపరేషన్స్ తదితర ఖాళీలు ఉన్నాయి. పదో తరగతి, ఐటీఐలో అర్హత కలిగిన అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటన జారీ చేసింది. పూర్తి నోటిఫికేషన్? ఈ నెలాఖరు నాటికి వెలువడే అవకాశం ఉంది.

**సీయూఈటీ పీజీ 2026 దరఖాస్తు గడువు పెంపు.. ఎప్పటి వరకంటే?**

కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్టు (సీయూఈటీ) పీజీ 2026-27 ప్రవేశాలకు సంబంధించి ప్రవేశ పరీక్షఆన్‌లైన్ దరఖాస్తు గడువు జనవరి 20వ తేదీతో ముగియనున్నాయి. ఇప్పటికే ఓసారి గడువు పొడించిన ఎన్టీయే మరోమారు గడువు పొడిగించింది. తాజా ప్రకటన మేరకు జనవరి 23, 2026వ తేదీ వరకు దరఖాస్తు గడువు పెంపొందించింది. ఆన్?లైన్? విధానంలో జరిగే ఈ పరీక్షలు దేశ వ్యాప్తంగా మొత్తం 276 నగరాల్లో మార్చి నెలలో జరగనున్నాయి. మొత్తం 157 సబ్జెక్టుల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు.

# సర్కార్ షాకింగ్ నిర్ణయం..

## ఇకపై బడి పిల్లలకు షూ బదులు చెప్పులే దిక్కు!



కర్ణాటకలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు యేటా అందించే షూ, సాక్స్ పంపిణీ పథకంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పు చేసింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా విద్యా శాఖ కొన్ని జిల్లాల్లో విద్యార్థులకు అందించే బూట్లకు బదులుగా చెప్పులు పంపిణీ చేయాలని భావించింది . వర్షాకాలం, వేసవిలో విద్యార్థులు ఎక్కువసేపు బూట్లు ధరించడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రాంతీయ వాతావరణానికి అనుగుణంగా పాదరక్షలను అందించడానికి విద్యాశాఖ చర్యలు తీసుకుంది.

**బూట్లకు బదులుగా చెప్పులు ఇవ్వడానికి ప్రధాన కారణాలు ఏమిటి?**

ఎక్కువసేపు బూట్లు ధరించడం వల్ల పాదాలలో చెమట పేరుకుపోయి ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. అలాగే వర్షాకాలంలో సాక్స్, బూట్లు తడిసిపోతే వాటిని ఆరబెట్టడం కష్టమవుతుంది. దీనివల్ల దుర్వాసన వచ్చే అవకాశం ఉంది. మరోవైపు వేసవి ఎండలో, వర్షాకాలంలో బురదలో బూట్లు ధరించడం కంటే చెప్పులు ధరించడం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. కాబట్టి పిల్లలకు చెప్పులు ఇవ్వాలనే ఆలోచనను పరిశీలిస్తున్నారు.

**జిల్లాల వారీగా డేటా సేకరణకు నోటీసు**

ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందు ఏ జిల్లాల్లో షూ ధరించడం ఎక్కువగా ఉందో సమాచారం సేకరించాలని విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్లను ఆదేశించింది. ముఖ్యంగా ఉర్దూ డైరెక్టరేట్, ఇతర మైనారిటీ భాషా పాఠశాలలు ఈ విషయంలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. షూ ధరించడం కష్టంగా ఉన్న జిల్లాల జాబితా ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటామని వర్గాలు తెలిపాయి.

**మళ్ళీ వెలుగులోకి వచ్చిన 2015 నాటి ప్రణాళికలు**

విద్యార్థులకు బూట్లకు బదులుగా చెప్పులు అందించాలనే ప్రతిపాదన కొత్తది కాదు. 2015లో కూడా ఇలాంటి పథకాన్ని ప్లాన్ చేశారు. కానీ వివిధ సాంకేతిక, పరిపాలనా కారణాల వల్ల ఆ పథకాన్ని పక్కన పెట్టారు. ఇప్పుడు పదేళ్ల తర్వాత 'చప్పలి భాగ్య' పథకం మళ్ళీ వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్?లను అందిస్తున్నారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.265, 6 నుంచి 8 తరగతుల విద్యార్థులకు రూ.295, 9 నుంచి 10 తరగతుల విద్యార్థులకు రూ.325 చొప్పున ధర నిర్ణయించారు.

# అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు ఊహించని స్పందన..

## గ్లోబల్ లీడర్లు వచ్చేస్తున్నారోచ్?!



అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన లక్ష మంది అత్యుత్తమ క్వాంటం కంప్యూటింగ్ నిపుణుల్ని తయారు చేయాలన్న లక్ష్యాన్ని ఇది సాకారం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. క్వాంటం రంగంలో దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆవిష్కరణలు, పరిశోధనలకు ఏపీని గమ్య స్థానంగా ఇది మారుస్తుందని ఆయన ఆకాంక్షించారు..

అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు అనూహ్య స్పందన వస్తుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్ష వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ ఈ కోర్సు నేర్చుకునేందుకు గానూ 50 వేల మంది నమోదు చేసుకోవటంపై సీఎం ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీలో లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసేలా సంకల్పం చేశామని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్, ఐబీఎం రీసెర్చ్ కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎన్ పీటీఈఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అడ్వాన్స్?డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సు నేర్చుకునేందుకు ఇంత పెద్ద సంఖ్యలో నమోదు కావటం ఆనందాన్ని ఇస్తోందని సీఎం స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన లక్ష మంది అత్యుత్తమ క్వాంటం కంప్యూటింగ్ నిపుణుల్ని తయారు చేయాలన్న లక్ష్యాన్ని ఇది సాకారం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. క్వాంటం రంగంలో దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆవిష్కరణలు, పరిశోధనలకు ఏపీని గమ్య స్థానంగా ఇది మారుస్తుందని ఆయన ఆకాంక్షించారు. క్వాంటం కంప్యూటింగ్ స్కిల్లింగ్ కోర్సులో బంగారు, వెండి పతకాలు సాధించే నిపుణులను స్వయంగా సత్కరించేందుకు ఎదురు చూస్తుంటానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో క్వాంటం రంగంలో వారే గ్లోబల్ లీడర్లుగా ఎదిగేందుకు ఆస్కారముందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. IIT మద్రాస్, IBM రీసెర్చ్ కలిసి ఛీూజుూ ద్వారా నిర్వహించిన అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్స్ కు ఆంధ్రప్రదేశ్ నుంచి 50 వేల మందికి పైగా నమోదు చేసుకున్నీరు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్ర యువతలో ఆసక్తి పెరగడం సంతోషం. లక్ష మంది క్వాంటం ప్రొఫెషనల్స్‌ను తీర్చిదిద్దే లక్ష్యం దిశగా అడుగు వేస్తున్నాంజ ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో క్వాంటం నిపుణుల తయారీపై ఫోకస్ పెడుతున్నాం. క్వాంటం రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా మార్చే ప్రయత్నం చేస్తున్నాం. దీర్ఘకాల పెట్టుబడులకు రాష్ట్రం ఆకర్షణీయ గమ్యంగా మారుతోంది. కోర్సులో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన వారిని స్వయంగా అభినందిస్తానని సీఎం చంద్రబాబు ఈ మేరకు ట్వీట్‌లో పేర్కొన్నారు.

క్రీడా వాయిస్

### క్రికెట్ స్టేడియంలో

# చెలరేగిన మంటలు..

## ప్రాణభయంతో పరుగులు తీసిన జనం!



ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్‌లో పెను ప్రమాదం తప్పింది. స్టేడియంలో మ్యాచ్ హోరాహోరీగా సాగుతుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆటగాళ్లు, అభిమానులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో పెర్త్ స్కార్చర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్టేడియం భవనం నుంచి పొగ రావడం టీవీ స్క్రీన్లపై స్పష్టంగా కనిపించింది. ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళవారం (జనవరి 20) పెర్త్ వేదికగా పెర్త్ స్కార్చర్స్, సిడ్నీ సిక్సర్స్ మధ్య క్వాలిఫైయర్ మ్యాచ్ జరుగుతుండగా, స్టేడియంలోని ఒక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెర్త్ ఆప్టస్ స్టేడియం భవనానికి బయటి వైపు ఉన్న ఒక గది నుంచి నల్లటి పొగ భారీగా ఆకాశంలోకి వ్యాపించడంతో స్టేడియంలో ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే ఈ ఘటన జరగడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.తొలి ఇన్నింగ్స్‌లో పెర్త్ స్కార్చర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్టేడియం భవనం నుంచి పొగ రావడం టీవీ స్క్రీన్లపై స్పష్టంగా కనిపించింది. వెంటనే అప్రమత్తమైన స్టేడియం సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక దళం అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం స్టేడియం బయటి గదిలో జరగడంతో ప్రాణనష్టం తప్పింది. ఆటగాళ్లకు లేదా ప్రేక్షకులకు ఎటువంటి హాని కలగలేదు. కాసేపు గందరగోళం నెలకొన్నప్పటికీ, మంటలు అదుపులోకి రావడంతో మ్యాచ్‌ను యథావిధిగా కొనసాగించారు. అయితే, ఇటీవల సౌతాఫ్రికాలో జరిగిన ఎస్ఎ20 మ్యాచ్ సందర్భంగా స్టేడియం పార్కింగ్‌లో మంటలు రావడం, ఇప్పుడు బిగ్ బాష్‌లో ఇలా జరగడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ క్వాలిఫైయర్ పోరులో పెర్త్ స్కార్చర్స్ బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 30 బంతుల్లో 49 పరుగులతో మెరుపులు మెరిపించినప్పటికీ, మిగిలిన వారు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. కెప్టెన్ ఆష్టన్ టర్నర్ 29 పరుగులు చేయగా, పెర్త్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 147 పరుగులు మాత్రమే చేయగలిగింది. సిడ్నీ సిక్సర్స్ బౌలర్లు మిచెల్ స్టార్క్, బెన్ ద్వార్షుయిస్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పెర్త్ జట్టును కట్టడి చేశారు. స్టేడియంలో మంటల టెన్షన్ ఉన్నప్పటికీ, మైదానంలో ఆట మాత్రం రసవత్తరంగా సాగింది.

# టీమిండియా ప్లేయింగ్ 11లో సస్పెన్స్..

## తిలక్ వర్మ ప్లేస్‌లో ఆడేది ఎవరు?



వన్డే సిరీస్‌ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో కివీస్‌ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. వన్డే సిరీస్‌ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో కివీస్‌ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గాయం కారణంగా ఈ సిరీస్‌లోని మొదటి మూడు మ్యాచ్?లకు దూరం కావడం భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. అతనికి ఆపరేషన్ జరగడంతో, అతని స్థానంలో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్?ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో ఉన్న ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్?ను మిడిల్ ఆర్డర్?లో ఆడిస్తారా లేక శ్రేయస్ అయ్యర్?కు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అయ్యర్ ప్రస్తుతం వరల్డ్ కప్ జట్టులో లేనందున, బ్యాకప్ ప్లేయర్‌గా అతన్ని పరీక్షించే అవకాశం ఉంది. ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ వచ్చే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బాధ్యతలతో పాటు ఓపెనర్?గా సంజూ తన మార్క్ చూపించాల్సి ఉంది. వన్డేల్లో వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ యాదవ్, తనకు ఇష్టమైన టీ20 ఫార్మాట్‌లో మళ్ళీ ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబేలు జట్టుకు బలాన్ని ఇస్తున్నారు. ఇక ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ మరోసారి తన పవర్ చూపించడానికి సిద్ధమయ్యాడు. బౌలింగ్ విషయానికి వస్తే.. జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణాలు పేస్ బాధ్యతలు మోయనున్నారు. నాగ్‌పూర్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వరుణ్ చక్రవర్తి ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగడం ఖాయం. మరో స్పిన్ ఆప్షన్‌గా రవి బిష్ణోయ్ లేదా కుల్దీప్ యాదవ్‌లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, ఈ టీ20 సిరీస్‌ను విజయంతో ప్రారంభించి వరల్డ్ కప్ ముందర ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.

# కోహ్లీ, రోహిత్ రేంజ్‌లో జీతం..

## బీసీసీఐ నుంచి రూ.7 కోట్లు అందుకుంటున్న ఆ ఇద్దరు ఎవరంటే?



బీసీసీఐ ఇచ్చే సెంట్రల్ కాంట్రాక్ట్ అంటేనే కోట్లు కురిపించే వరం. అయితే అందరు ప్లేయర్లకు సమానంగా జీతాలు ఉండవు. ప్రస్తుతం టీమిండియాలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో సమానంగా భారీ వేతనం అందుకుంటున్న ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. బీసీసీఐ ఇచ్చే సెంట్రల్ కాంట్రాక్ట్ అంటేనే కోట్లు కురిపించే వరం. అయితే అందరు ప్లేయర్లకు సమానంగా జీతాలు ఉండవు. ప్రస్తుతం టీమిండియాలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో సమానంగా భారీ వేతనం అందుకుంటున్న ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి త్వరలో తన యాన్యువల్ సెంట్రల్ కాంట్రాక్ట్ విధానంలో కీలక మార్పులు చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న గ్రేడ్ ఎ+, గ్రేడ్ ఎ, గ్రేడ్ బి, గ్రేడ్ సి అనే నాలుగు విభాగాల్లో గ్రేడ్ఎ+ను పూర్తిగా తొలగించే దిశగా అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అడుగులు వేస్తోంది. ఒకవేళ ఇదే జరిగితే, ఆటగాళ్లను కేవలం మూడు కేటగిరీలుగానే విభజిస్తారు. ప్రస్తుతం అత్యున్నత విభాగమైన గ్రేడ్ ఎ+ లో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ.7 కోట్ల భారీ వేతనం లభిస్తోంది. టీమిండియాలో స్టార్ హోదా కలిగిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు గ్రేడ్ ఎ+ లో ఉన్నారనే విషయం అందరికీ తెలిసిందే. అయితే వీరికి సమానంగా మరో ఇద్దరు ఆటగాళ్లు కూడా అదే స్థాయిలో అంటే రూ.7 కోట్ల జీతం అందుకుంటున్నారు. వారే టీమిండియా నమ్మదగ్గ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా. మూడు ఫార్మాట్లలోనూ నిలకడగా రాణిస్తున్నందున బీసీసీఐ వీరిద్దరికీ కూడా రోహిత్, కోహ్లీలతో సమానంగా అత్యున్నత గ్రేడ్ ఇచ్చి గౌరవిస్తోంది. ఇక టీమిండియా భవిష్యత్ కెప్టెన్‌గా భావిస్తున్న శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ప్రస్తుతం గ్రేడ్ ఎలో ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.5 కోట్ల చొప్పున వేతనం అందుతోంది. టీ20 స్పెషలిస్ట్, భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గ్రేడ్ దీ లో ఉండటంతో ఆయనకు సంవత్సరానికి రూ.3 కోట్లు లభిస్తున్నాయి. కాగా, రాబోయే కొత్త విధానంలో సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా జీతాలు నిర్ణయించాలని బోర్డు భావిస్తోంది. అదే జరిగితే కొందరి ఆటగాళ్ల ఆదాయంలో భారీ మార్పులు వచ్చే అవకాశం ఉంది.

# కొబ్బరి బొండంపై హిట్‌మ్యాన్ బొమ్మ..

## కళాకారుడి ప్రతిభకు రోహిత్‌శర్మ ఫ్యాన్స్ ఫిదా



సమాజంలో సెలబ్రెటీలకు ఉండే హవానే వేరు. ముఖ్యంగా సినీ, క్రీడాకారులకు లక్షలాది.. కాదు కాదు.. కోట్లాది అభిమానులు ఉంటారు. వారు చూపే అభిమానం వెలకట్టలేనిదిగా ఉంటుంది. సమయం దొరికినప్పుడు తమ అభిమానాన్ని రకరకాలుగా చాటేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇక క్రికెట్ ఆటగాళ్లకు ఉండే క్రేజ్. సమాజంలో సెలబ్రెటీలకు ఉండే హవానే వేరు. ముఖ్యంగా సినీ, క్రీడాకారులకు లక్షలాది.. కాదు కాదు.. కోట్లాది అభిమానులు ఉంటారు. వారు చూపే అభిమానం వెలకట్టలేనిదిగా ఉంటుంది. సమయం దొరికినప్పుడు తమ అభిమానాన్ని రకరకాలుగా చాటేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇక క్రికెట్ ఆటగాళ్లకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. తమకు ఇష్టమైన క్రికెటర్‌ను ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది అభిమానులు ఆరాదిస్తుంటారు. భారత జట్టు మాజీ కెప్టెన్, హిట్ మ్యాన్‌గా పేరొందిన రోహిత్‌శర్మకు అయితే ఫ్యాన్ ఫాలోయింగ్ ఓ రేంజ్‌లో ఉంటుంది. రోహిత్ శర్మ ఓపెనర్‌గా దిగి తనమార్క్ షాట్లతో భారీ సిక్సర్లు, ఫుల్?షాట్లు కొడుతుంటే స్టేడియం ఓ రేంజ్‌లో ఊగిపోతుంటుంది. 2027 వన్డేప్రపంచకప్ ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ మాజీ సారథిపై తనకున్న అభిమానాన్ని ఒక యువకుడు తనదైన శైలిలో వ్యక్తపరిచాడు. ఓ కొబ్బరి బోండంపై టీమిండియా స్టార్ రోహిత్ శర్మ బొమ్మను చాలా నేర్పుగా చెక్కి అబ్బురపరిచాడు. ప్రస్తుతం 'కోకోనట్ రోహిత్' వీడియో నెట్టింట వైరలగా మారింది. గతంలో ఒక కుర్రాడు క్యూబిక్ రూబ్స్‌తో పేసర్ మహమ్మద్ షమీ బొమ్మకు రూపమిస్తే, ఇప్పుడు రోహిత్ శర్మ అభిమాని ఒకరు కొబ్బరి బోండంపై తన కళా ప్రావీణ్యాన్ని ప్రదర్శించాడు. పొడవాటి కొబ్బరి బోండం పైభాగాన్ని తన అభిమాన క్రీడాకారుడు చిన్న కత్తితో ఎంతో నేర్పుగా.. రోహిత్ చిత్రాన్ని ఆవిష్కరించాడు. తలపై టోపీగా కొబ్బరి బోండం భాగాన్నే మలిచిన తీరు అభిమానులను అబ్బురపరుస్తోంది. సెల్ఫ్‌లెస్ అనే ఎక్స్ యూజర్ పోస్ట్ చేసిన కోకోనట్ రోహిత్ వీడియో ప్రస్తుతం నెట్టింట ఓ రేంజ్‌లో చక్కర్లు కొడుతోంది. కోకోనట్ రోహిత్ అపురూపమైన చిత్రాన్ని చూసిన వారంతా ఈ కుర్రాడి ప్రతిభను కొనియాడుతున్నారు. రోహిత్ శర్మ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు.

### చిచ్చరపిడుగుల ఊచకోత..

# వరల్డ్ కప్‌లో అగ్రస్థానంలో టీమిండియా



జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరుగుతున్న ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ 2026లో భారత కుర్రాళ్లు దుమ్మురేపుతున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతూ సూపర్-6 బెర్త్‌ను ఖాయం చేసుకున్న తొలి జట్టుగా రికార్డు సృష్టించారు. శనివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ కెప్టెన్సీలోని టీమిండియా 18 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ 2026లో భారత యువ జట్టు విజయ యాత్ర కొనసాగిస్తోంది. శనివారం బంగ్లాదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ కెప్టెన్సీలోని టీమిండియా 18 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో భారత్ అధికారికంగా సూపర్-6 దశకు చేరుకుంది. ఈ టోర్నీలో సూపర్-6కు అర్హత సాధించిన మొదటి జట్టుగా భారత్ నిలిచింది. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో అమెరికాను 6 వికెట్ల తేడాతో చిత్తు చేసిన భారత్, ఇప్పుడు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి గ్రూప్-బిలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 16 జట్లు తలపడుతున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించగా, ప్రతి గ్రూపు నుంచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-6కు వెళ్తాయి. ప్రస్తుతం భారత్ ఉన్న గ్రూప్-బిలో న్యూజిలాండ్ రెండో స్థానంలో ఉండగా, అమెరికా మూడో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌లో ఓడిపోయి చివరి స్థానంలో ఉంది. భారత్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకోవడం విశేషం. మిగిలిన గ్రూపుల విషయానికి వస్తే.. గ్రూప్-ఏలో శ్రీలంక, గ్రూప్-సిలో ఇంగ్లండ్, గ్రూప్-డిలో ఆఫ్ఘనిస్తాన్ తమ ఆధిపత్యాన్ని చాటుతున్నాయి. ఆశ్చర్యకరంగా గ్రూప్-డిలో బలమైన దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్ల కంటే ఆఫ్ఘనిస్తాన్ ముందంజలో ఉంది. పాకిస్తాన్ గ్రూప్-సిలో ఇంగ్లండ్ తర్వాత రెండో స్థానంలో కొనసాగుతోంది. భారత జట్టు తదుపరి మ్యాచ్‌లలో ఇదే ఫామ్ కొనసాగిస్తే, ఆరోసారి టైటిల్ గెలవడం కష్టమేమీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

# నాకెవ్వరూ లేరు..

## ఆయనకు మాత్రమే నా బాధ చెప్పుకుంటా..



టాలీవుడ్ ప్రముఖ నటి రేణూ దేశాయ్ గత రెండు రోజులుగా వార్తల్లో నిలుస్తున్నారు. వీధి కుక్కల రక్షణ గురించి సోమవారం ( జనవరి 19) ప్రెస్ మీట్ పెట్టిన ఆమె చాలా అగ్రెసివ్ గా మాట్లాడారు. అయితే ఈ ప్రెస్ మీట్ పెట్టిన తర్వాత సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు రేణూ దేశాయ్.

సినిమాలకు దూరంగా ఉన్న రేణూ దేశాయ్ తన సామాజిక సేవా కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటున్నారు. ముఖ్యంగా మహిళలు, మూగ జీవాలకు సంబంధించి పలు మంచి కార్యక్రమాలు, క్యాంపెయిన్లు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల వీధి కుక్కలపై జరుగుతున్న దాడులపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం (జనవరి 19) ఇదే అంశంపై ప్రెస్ మీట్ పెట్టిన ఆమె చాలా అగ్రెసివ్ గా మాట్లాడారు. ఐదు కుక్కలు కరిస్తే మిగతా వాటన్నింటినీ చంపేస్తారా? అని మండిపడ్డారు. అయితే ఉన్నట్లుండి రేణూ దేశాయ్ ఇలా ప్రెస్ మీట్ పెట్టడంపై భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశంతోనే ఆమె ఇదంతా చేస్తుందనే కామెంట్స్ వినిపించాయి. అయితే తనకు రాజకీయాలు ఇష్టం లేదని, ఏ పార్టీలోకి వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఆమె ఇన్ స్టా గ్రామ్ లో ఒక సంచలన పోస్ట్ పెట్టారు. ఈ మేరకు కాశీలోని గంగ నదిలో బోటులో ఉన్న వీడియోని షేర్ చేసిన రేణూ దేశాయ్.. 'నన్ను కాపాడడానికి అమ్మనాన్న, అన్నయ్య, భర్త.. ఎవరూ లేరు. ఈ విషయంలో నా తప్పు లేకపోయినా సరే ఎందరో నన్ను విమర్శిస్తున్నారు. మీరు చేసే కామెంట్స్‌పై తిరిగి నేను స్పందించను. నేను నమ్మే భగవంతుడి దగ్గర మాత్రమే నా బాధను చెప్పుకుంటాను. ఆయన నా ప్రార్థనలు వింటున్నాడనే నమ్మకం నాకు ఉంది. నేను ఎప్పటికప్పుడు కాశీకి ఎందుకు వెళ్తానో మీకు ఇప్పుడు అర్థమైంటుంది' అని రాసుకొచ్చారు రేణూ దేశాయ్. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతోంది.

# స్పెషల్ సాంగ్స్ చేయడానికి రెడీ..

## కానీ ఆ నలుగురితోనే అంటున్న పాన్ ఇండియా హీరోయిన్

చాలా మంది అందాల భామలు హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. చాలా మంది అందాల భామలు తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. కొంతమంది అందాల భామలు ఓవర్ నైట్ లోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఇక హీరోయిన్ ఎలాంటి పాత్రల్లో నటించడానికైనా సిద్ధమవుతున్నారు. రాను రాను హీరోయిన్స్ క్రేజ్ మరింత పెరుగుతుంది. ఇప్పుడు హీరోలకు సమానంగా కొందరు హీరోయిన్స్ సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నారు. అలాగే మరికొంతమంది రెమ్యునరేషన్స్ కూడా అందుకుంటున్నారు. అలాగే కొత్త కొత్త ముద్దుగుమ్మలు పరిచయం అవుతూ తమ అందచందాలతో కవ్విస్తున్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ స్టెప్పులేస్తూ అదరగొడుతున్నారు. సమంత, తమన్నా, శ్రీలీల ఇలా చాలా మంది ముద్దుగుమ్మలు స్పెషల్ సాంగ్స్ లో అదరగొడుతున్నారు. ఇక ఇప్పుడు మరో స్టార్ హీరోయిన్ కూడా స్పెషల్ సాంగ్ చేయడానికి రెడీ అయ్యింది. కానీ కొన్ని కండిషన్స్ పెట్టింది. ఓ నలుగురు డైరెక్టర్స్ పేర్లు చెప్పి.. ఆ నలుగురు అడిగితే స్పెషల్ సాంగ్ చేస్తా అని చెప్పింది. ఇంతకూ ఆ స్టార్ హీరోయిన్ ఎవరు.? ఆమె చెప్పిన దర్శకులు ఎవరో ఇప్పుడు చూద్దాం.! తక్కువ సమయంలోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది స్టార్ బ్యూటీ రష్మిక మందన్న. 9 ఏళ్ల కెరీర్ లో నాలుగు భాషల్లో మొత్తం 25 మూవీస్ లో నటించింది రష్మిక మందన్న. ఈ సినిమాల్లో హిట్స్, సూపర్ హిట్స్, బ్లాక్ బస్టర్స్ తో పాటు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసిన సినిమాలు ఎన్నో ఉండటం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలు సాధిస్తూ తన స్టార్ డమ్ క్రేజ్ చూపిస్తోంది రష్మిక. అందం, నటన, ఆకర్షణతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మరో హీరోయిన్ కు లేనంత క్రేజ్ ను సొంతం చేసుకుంటోంది రష్మిక. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. మొన్నామధ్య రష్మిక గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతుంది ఈ సినిమా. కాగా రష్మిక స్పెషల్ సాంగ్ చేయడం పై ఆసక్తికర కామెంట్స్ చేసింది. మొన్నామధ్య నటుడు జగపతి బాబు టాక్ షోకు రష్మిక హాజరయ్యింది. ఈ ఇంటర్వ్యూలో పలు విషయాలు పంచుకుంది. తనకు విభిన్నమైన పాత్రలు చేయడం అంటే ఇష్టమని చెప్పింది. అలాగే కథ నచ్చితే నెగిటివ్ రోల్స్ లోనూ చేస్తాను అని తెలిపింది. అలాగే తన మైండ్ లో నలుగురు దర్శకులు ఉన్నారని, వాళ్లు అడిగితే మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని తెలిపింది. ఆ నలుగురు తప్పితే ఎవరు అడిగినా ప్రత్యేక గీతాల్లో నటించనని చెప్పింది.. ఆ నలుగురు ఎవరు అనేది మాత్రం రష్మిక చెప్పలేదు. అలాగే స్పెషల్ సాంగ్ అనేది తాను హీరోయిన్ గా చేస్తున్న సినిమాలోనే స్పెషల్ సాంగ్ చేస్తా అని తెలిపింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.





## ఈ రికార్డు తెలుగు ప్రేక్షకులది..

# నా అభిమానులది..!

## చిరంజీవి ఎమోషనల్ మెసేజ్

మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ సినిమా మన శంకర వరప్రసాద్ గారు. అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు రాబట్టి గత రికార్డులన్నీ తుడిచేస్తోంది. ఇప్పటికే ఈ మెగా మూవీ కలెక్షన్లు రూ. 300 కోట్లు దాటినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్ల గ్రాస్ సాధించిన మన శంకర వర ప్రసాద్ గారు సినిమా ఘన విజయం నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి గారు ఎమోషనల్ మెసేజ్ షేర్ చేశారు. అత్యంత వేగంగా రూ. 300 కోట్ల మార్క్?ను చేరిన తెలుగు చిత్రంగా మన శంకర వర ప్రసాద్ గారు ఘనత సాధించింది. ఈ చిత్రం ఉత్తర అమెరికాలో 3 మిలియన్ డాలర్ల మార్కును కూడా అధిగమించి, చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి ఇద్దరికీ అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. 8వ రోజు అద్భుతమైన వసూళ్లు నమోదు చేసి, భారీ బుకింగ్?లతో 9వ రోజున మరింత జోరుని కొనసాగుస్తోంది ఈ సినిమా. ఇప్పటికే అనేక రికార్డులను బద్దలు కొట్టిన ఈ చిత్రం, ఇప్పుడు మరిన్ని మైలురాళ్ల దిశగా అడుగులు వేస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తూ, పండుగ వాతావరణానికి మరింత ఉత్సాహాన్ని నింపుతున్న తరుణంలో మెగాస్టార్ చిరంజీవి ఈ విజయం వెనుక నిలిచిన ప్రేక్షకులు, డిస్ట్రిబ్యూటర్లు, సినిమా టీమ్? కు కృతజ్ఞతలు తెలిపారు. తన కెరీర్?లోని ప్రతి మైలురాయి తరతరాల సినీ ప్రేమికుల అభిమానంతోనే రూపుదిద్దుకుందని తెలియజేశారు చిరు. "మన శంకర వర ప్రసాద్ గారు సాధించిన ఈ అద్భుతమైన విజయాన్ని చూసి నా మనసు కృతజ్ఞతతో నిండిపోయింది. నేను ఎప్పుడూ మీ ప్రేమకు ప్రతిరూపమని చెబుతూనే ఉంటాను, ఈ రోజు మీరు దానిని మరోసారి నిరూపించారు. ఈ రికార్డు తెలుగు ప్రేక్షకులది, డిస్ట్రిబ్యూటర్లది, దశాబ్దాలుగా నా వెంట నిలిచిన మెగా అభిమానులది. థియేటర్లలో మీ విజిల్స్?నే నాకు ప్రాణం. రికార్డులు వస్తాయి, పోతాయి" కానీ మీ ప్రేమ మాత్రం శాశ్వతం. ఈ బ్లాక్?బస్టర్ విజయం దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు ు సుష్మితతో పాటు మొత్తం టీమ్ చేసిన కృషికి నిదర్శనం. నాపై మీరు చూపించిన నమ్మకానికి ఇది అంకితం. వేడుకలు కొనసాగిద్దాం. లవ్ యూ ఆల్ అంటూ లేఖను విడుదల చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. అలాగే నయనతార హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా దూసుకుపోతుంది.

# సినిమా చూసా.. అందరూ ఇరగదీశారు..

## ఆ మూవీపై అల్లు అర్జున్ అదిరిపోయే రివ్యూ



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇటీవలే జపాన్ లో పర్యటించారు. తన భార్య అల్లు స్నేహ రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి అక్కడి చారిత్రాత్మక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. అలాగే ఇటీవలే జపాన్‌లో రిలీజైన తన పుష్ప 2 సినిమా ప్రమోషన్లలోనూ చురుగ్గా పాల్గొన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా భారీ బడ్జెట్ తో పాటు భారీ స్థాయిలో తెరకెక్కుతుంది. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా భారీ హైప్ క్రియేట్ అయ్యింది. అట్లీ సినిమాతో పాటు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమాను అనౌన్స్ చేశారు. దాంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా అల్లు అర్జున్ ఓ సినిమా పై రివ్యూ ఇచ్చారు. సినిమా అదిరిపోయింది అంటూ చిత్రయూనిట్ కు అభినందనలు తెలిపారు. ఇంతకూ ఆ సినిమా ఏదో తెలుసా.? తాజాగా అల్లు అర్జున్ సోషల్ మీడియాలో ఓ మూవీ పై ప్రశంసలు కురిపించారు. దాంతో బన్నీ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఆ సినిమా ఏదో కాదు.. లేటెస్ట్ సంక్రాంతి బ్లాక్ బస్టర్ మూవీ మన శంకర వరప్రసాద్ గారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. అలాగే కలెక్షన్స్ పరంగాను సినిమా దూసుకుపోతుంది. ఇప్పటికే ఈ సినిమా 300కోట్ల క్లబ్ లోకి చేరిపోయిందని తెలుస్తుంది. గత ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, ఈ సంక్రాంతికి చిరంజీవి సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తాజాగా అల్లు అర్జున్ చిరంజీవి సినిమాకు అదిరిపోయే రివ్యూ ఇచ్చారు. చిత్రయూనిట్ అందరికి అభినందనలు.. బాస్ ఈజ్ బ్యాక్.. చిరంజీవి గారు మరోసారి స్క్రీన్ పై వెలిగిపోయారు చాలా ఆనందంగా ఉంది. వెంకటేష్ గారు అదరగొట్టారు. నయనతార చాలా అందంగా కనిపించారు. భీమ్స్ అందించిన సంగీతం సూపర్ గా ఉంది అలాగే దర్శకుడు అనిల్ రావిపూడి గురించి ప్రస్తావిస్తూ.. అభినందనలు సక్సెస్ మిషన్ అనిల్ గారు. సంక్రాంతికి వస్తారు హిట్ కొడతారు.. రిపీట్ అంటూ రాసుకొచ్చారు అల్లు అర్జున్.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL